









గేయాలు

పౌరాణిక,జానపద,సామాజిక

పోయిట్రీ వర్క్ షాప్









సదాశివ సమారంభాం


గురు దక్షిణామూర్తి


గురు వేదవ్యాస మహర్షి


గురు శుక మహర్షి



గురు నారద మహర్షి


గురు వాల్మీకి మహర్షి


గురు శ్రీకృష్ణ


శంకరాచార్య మధ్యమాం


గురు దత్తాత్రేయ


గురు బాబాజీ



గురు గౌతమ బుద్ధ


గురు ఆదిశంకరాచార్య



గురు రామానుజాచార్యులు


గురు జ్ఞానేశ్వర్


గురు రవిదాస్


గురు కబీర్ దాస్


గురు చైతన్య మహా ప్రభువు



గురు నానక్


గురు రాఘవేంద్ర స్వామి


గురు వీరబ్రహ్మేంద్ర స్వామి


యోగి వేమన

అస్మదాచార్య పర్యంతాం


గురు త్రైలింగ స్వామి


గురు లాహిరి మహాశయ



గురు రామకృష్ణ పరమహంస, అమ్మ శారదాదేవి


గురు వివేకానంద



గురు సాయి బాబా


గురు అరబిందో


గురు రమణ మహర్షి


గురు యోగానంద


గురు భక్తివేదాంత ప్రభుపాద


గురు మళయాళస్వామి


గురు విద్యాప్రకాశానందగిరి


గురు చంద్రశేఖర పరమాచార్య

వందే గురుపరంపరాం..




నన్ను "నేను" తెలుసుకోవటానికి

నన్ను "నేను" మార్చుకోవటానికి

"నేను" గా ఉండటానికి

మరియు అత్యుత్తమ జీవన విధానానికి

కావలసిన భక్తి,జ్ఞాన,కర్మ,ధర్మ సమాచారం ఒకేచోట తెలుగులో ఉచితంగా!

సాధారణంగా వేదాంతం తెలుసుకోవాలనే కోరిక వుంటుంది, కాని గ్రంధాలు అందుబాటులో లేవు. ఇంకొకరి దగ్గర గ్రంధాలు వుంటాయి, కాని జిజ్ఞాసువులకి ఎక్కడ ఉన్నవో తెలియదు. అలాగే కొన్ని లైబ్రరీ లో కొన్ని రకాల పుస్తకాలు మాత్రమే లభ్యం అవుతున్నాయి, అంతేగాక విలువైన గ్రంధాలు సరైన సంరక్షణ లేక కనుమరుగైపోతున్నాయి, కనుక మన అందరి కోసం భారత ప్రభుత్వం పురాతన ఆధ్యాత్మిక గ్రంధాలను సంరక్షించే నిమిత్తం ఎంతో శ్రమతో కంప్యూటరీకరణ ద్వారా ఒక చోట చేర్చుతూ ఆన్ లైన్ చేయటం జరిగింది. ఇటువంటి విలువైన జ్ఞాన సంపదను మరింత సులభంగా అందుబాటులోకి తీసుకురావటానికి సాయి రామ్ సేవక బృందం ఉడతా భక్తి గా ఇప్పటివరకి దాదాపు **5000** పుస్తకాలను వివిధ వర్గాలుగా విభజించి PDF(eBOOK) రూపంలో ఆన్ లైన్ లో ఉచితంగా అందించటం జరిగింది. కనుక ప్రతి ఒక్కరు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరు. ఇందుకు సహాయం అందించిన భారత ప్రభుత్వపు వెబ్ సైట్(డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా http://www.new.dli.ernet.in), ఆర్కైవ్ వెబ్ సైట్(https://archive.org), గూగుల్ వెబ్ సైట్(https://www.google.co.in), మైక్రోసాఫ్ట్ వెబ్ సైట్(http://www.microsoft.com) కు మేము ఋణపడివున్నాము.అలాగే ఇటువంటి బృహత్తర కార్యక్రమానికి పెద్ద మొత్తం లో గ్రంధాలను అందించిన తిరుమల తిరుపతి దేవస్థానమునకు కూడా మనం ఋణపడివున్నాము. సాయి రామ్ సేవక బృందం కోరుకొనేది ఒక్కటే, ప్రతి ఇల్లు ఆధ్యాత్మిక జ్ఞాన గ్రంధాలతో నిండిపోవాలన్నదే మా కోరిక.

ఈ గ్రంధాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) భారత ప్రభుత్వపు వెబ్ సైట్: http://www.new.dli.ernet.in లేక http://www.dli.ernet.in
2) సాయి రామ్ వెబ్ సైట్: http://www.sairealattitudemanagement.org
3) సాయి రామ్ గూగుల్ సైట్: https://sites.google.com/site/sairealattitudemanagement
4) ఆర్కైవ్ వెబ్ సైట్: https://archive.org/details/SaiRealAttitudeManagement

ఈ జ్ఞాన యజ్ఞం పై గల సలహాలు,సూచనలకు సేవక బృందాన్ని సంప్రదించుటకు: sairealattitudemgt@gmail.com

సాయి రామ్ భక్తి,జ్ఞాన సమాచారం: https://www.facebook.com/SaiRealAttitudeManagement

సాయి రామ్ భక్తి,జ్ఞాన సంబంద వీడియోలు: https://www.youtube.com/user/sairealattitudemgt

ఈ జ్ఞాన యజ్ఞంలో ప్రతి ఒక్కరు పాల్గొని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని,మీరు సంతృప్తులైతే మరొక సాధకునికి, జిజ్ఞాసువులకు మార్గం చూపించగలరని ఆశిస్తున్నాము. మీరు చదువుకోవటంలో ఏమైనా ఇబ్బంది కలిగితే సేవక బృందంను సంప్రదించగలరు. ఒకవేళ మా సేవలో ఏమైన పొరపాటు వస్తే మన్నించగలరు.

ఈ గ్రంధపు భారత ప్రభుత్వ డిజిటల్ లైబ్రరీ గుర్తింపు సంఖ్య: 2990100051739

గమనిక: భక్తి,జ్ఞాన ప్రచారార్ధం **ఉచితంగా eBook** రూపంలో భారత ప్రభుత్వపు సహాయంతో ఇవ్వడం జరిగింది. ఈ గ్రంధముపై వ్యాపార,ముద్రణ హక్కులు రచయిత,పబ్లిషర్స్ కి గలవు, కనుక వారిని సంప్రదించగలరని మనవి చేసుకొంటున్నాము.

Sai**R**eal**A**ttitude**M**anagement(SAI RAM) - సాయి నిజ వ్యక్తిత్వ నిర్వహణ(సాయి రామ్)

* సర్వం శ్రీ సాయినాధ పాద సమర్పణమస్తు *

భారత ప్రభుత్వపు వెబ్ సైట్ - డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా

http://www.new.dli.ernet.in

Digital Library of India: Inc ×

www.new.dli.ernet.in

Digital Library of India

Hosted by: Indian Institute of Science, Bangalore in co-operation with
CMU, IIIT-H, NSF, ERNET and MCIT for the Govt. of India and 21 major participating centres.

Home | Vision | Mission | Goals | Benefits | Content Selection | Current Status | People | Funding | Copyright Policy | FAQ | RFP

Books Journals Newspapers
Palm-Leaves (Manuscripts)

Title: Ramayanam
Author:
Year: to
Subject: Any Subject
Language: Telugu
Scanning Centre: Any Centre

Clear | Search

Presentations and Report
Statistics Report
Status Report
Feedback | Suggestions | Problems | Missing links or Books

Click here for PDF collection
DLI MIRROR at IUCAA Data Center PUNE

DLI

For the first time in history, the Digital Library of India is digitizing all the significant works of Mankind.

Click Here to know More about DLI New!

Books	Journals	Newspapers	Manuscripts
Rashtrapati Bhavan CMU-Books Sanskrit TTD,Tirupathi Kerala Sahitya Akademi	INSA	Times of India Indian Express The Hindu Deccan Herald Eenadu Vaartha	Tamil Heritage Foundation AnnaUniversity NEW!

Title Beginning with.

A B C D E F G H I J K L M N O P Q R S T U V W X Y Z

Author's Last Name

A B C D E F G H I J K L M N O P Q R S T U V W X Y Z

Year

1850-1900 | 1901-1910 | 1911-1920 | 1921-1930 | 1931-1940 | 1941-1950 | 1951-

Subject

Astrophysics | Biology | Chemistry | Education | Law | Mathematics | Mythology | Religion | For more subjects...

Language

Sanskrit | English | Bengali | Hindi | Kannada | Marathi | Tamil | Telugu | Urdu

అతి విశిష్టం ఈ దానం!

స్వామి వివేకానంద

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్న్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.



రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, జవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

పొయిట్రీ వర్క్‌షాప్

శతాధిక తెలుగు కవుల చేతిరాతల కవితాసంకలనం

1862-1962



సంపాదకుడు

డా॥ ఏటుకూరి ప్రసాద్

శ్రీ శ్రీ స్మారక సంస్థ

ఆంధ్రప్రదేశ్ అభ్యుదయ రచయితల సంఘం

హైదరాబాద్



కీ. శే. శ్రీ గొబ్బూరు వేంకటానంద రాఘవరావు

ఇక ఈ గ్రంథం మంచి చెడ్డలు నిర్ణయించాల్సింది పాఠకులైన మీరే. దీని ప్రచురణలో రచనలందించి సాయపడిన కవి మిత్రులకూ, ఆర్థిక సహకారాన్నందించి ముందుకు నడిపించిన సాహిత్యపోషకులకూ, విశాలాంధ్ర ప్రచురణాలయానికీ హృదయపూర్వక ధన్యవాదాలు.

3-6-737/3, హిమాయత్ నగర్
హైద్రాబాద్ - 500 029


శ్రీశ్రీ స్మారకసంస్థ



కృతజ్ఞతలు



కీ.శే. పరుచూరి వల్లభరాయుడు
(17-10-1987) స్మృత్యర్థం
వారి కుమారులు
శ్రీ వి. జయధర్‌లాల్;
శ్రీ పి. వీరభద్రరావు,
శ్రీ పి. రామనాధబాబు,
శ్రీ పి. పాపారావు
విరాళం రు. 11,000/-



సాహిత్యాభిలాషి, పోషకులు
సాహితీ మిత్రులు
శ్రీ నర్రా కోటయ్య విరాళం
రు. 5,000/-



సాహితీ మిత్రులు
శ్రీ పరుచూరి హనుమంతరావు



సాహిత్యాభిమాని, పోషకులు
శ్రీ ఎన్. జ్ఞానయ్య

ఇంకా ...

శ్రీ యస్వీ. నాయుడు, విజయకుమార్ యన్.బి. కళాశాల అధ్యాపక మిత్రులు	రూ 2,500/-
శ్రీ పి. రాఘవరాజు, లేజర్‌డాట్	రూ 1,500/-
శ్రీ ఏ. పుల్లారెడ్డి	రూ. 1,000/-
శ్రీ బి.సి.హెచ్ వెంకట సుబ్బయ్య	రూ 1,000/-
శ్రీ సుధాకర్ కుండే	రూ 1,000/-

ఇతర శ్రేయోభిలాషులు .

పొయిట్రీ వర్క్‌షాప్



KEY NOTE

ఒక కవిని పట్టుకొని నిలదీసి "మీరు కవిత్వం ఎలా రాస్తారు" - అని అడిగితే అతని సమాధానం బహుశా ఎవరికీ సంతృప్తికరంగా ఉండక పోవచ్చు. కథలెలా రాస్తారంటే చెప్పగల్గుతున్నప్పుడు, విమర్శలెలా సాగిస్తారో వివరించగల్గినప్పుడు దీనికేం వచ్చింది? అన్న అనుమానం అందరికీ కల్గుతుంది. ఈ పరిస్థితుల్లో కవి చెప్పింది సంతృప్తికరంగా లేనప్పుడు అతని రచనలను తీసుకొని మనమే మన ప్రశ్నలకు సమాధానం కోసం, విశ్లేషించుకోవడం తప్ప మరో దగ్గర దారి లేదు. 1972లో అభ్యుదయ రచయితల సంఘం కవుల చిత్తు ప్రతుల మీద హైద్రాబాద్‌లో ఆచార్య జి.జె. రామారావు గారి నేతృత్వంలో చర్చ నిర్వహించింది. అలాగే 1992లో తెలుగు విశ్వ విద్యాలయం, నవకవుల చిత్తు ప్రతుల మీద రాజమండ్రిలో ఒక వర్క్‌షాప్ నిర్వహించింది. ఇవన్నీ కవుల సమక్షంలో, పరోక్షంలోది ఈ కృషి. ఆ ప్రాసెస్ కోసం మనక్కావలసిన ముడిసరకు అతని భావోద్రేకాలను కాగితం మీదికెక్కించిన భిన్నభిన్న దశలే! కవిత చదివినప్పుడు వస్తువు తెలుస్తుంది. క్రమంగా విడిపోయేవి ఎవరికి రాస్తున్నాడు? ఎలా రాస్తున్నాడనేవి? అందుకే ఈ వర్క్‌షాపు. ఇప్పుడిప్పుడే కవిత్వంలో తప్పటడుగులు వేస్తున్న - తప్పటడుగులదాకా ఎదగలేదనుకోండి - యువకవులు కొందరు "నేనోమంచి కవిత రాసుకొచ్చానం"టూంటారు. నిజంగానే అంత తక్కువ కాలవ్యవధిలో అంత అద్భుతాన్ని సృష్టించగలరా? ఏమో ఇవన్నీ వింటూంటే చూస్తుంటే (యువకవుల ఆత్మవిశ్వాసం మీద నమ్మకం లేకపోవడం కాదు గానీ) వెనక తరాల వారి కవితా వ్యవసాయం వీరికందించడం మంచిది -- అన్న అభిప్రాయానికి రూపకల్పనే ఈ వర్క్‌షాప్.

టాల్‌స్టాయ్, యుద్ధము - శాంతిని అనేక పర్యాయాలు తిరగ రాశాడు. కన్యాశుల్కం నాటకం కథ సరేసరి మన కళ్ళముందుంది. వచన రచయితలే ఇలా చేస్తున్నప్పుడు మరి కవులు; కొట్టివేతలూ, తుడుపులూ, మార్పులు,

చేర్పులూ చేయకుండా రాస్తారంటారా? ఇతర భాషల్లో వెతికితే ఉన్నారు. వారి కవితలు అచ్చయ్యాయి కూడా. మరి తెలుగులో కనబడటంలేదే! మార్పులతో మాట వదిలెయ్యండి. చేతిరాతలతో అచ్చయినవి శీలావీర్రాజు 'కిటికీ కన్ను' (1980), శ్రీశ్రీ 'మహాప్రస్థానం' (1981) సంకలనాలు మినహా వేరే కనబడడమే లేదు. 1970లలో నిజామాబాద్ ఇందూరు భారతి కవులు 'సైబ' చేతి రాతతో సైక్లోస్టైల్డ్ సంకలనం ప్రకటించారు. అచ్చుకంటే ముందర దీన్ని ఒక దశగా పరిగణించవచ్చు. ఆ తరువాత సైబ తన సంపుటి కూడా ఇలాగే ఒకటి అచ్చేశారు. అలిసెట్టి ప్రభాకర్ కూడా తన కవితలను చేతిరాతతో అచ్చేశాడు. స్వీయ కవితా సంపుటాలలో కవులు తమ చేతిరాతతో ఒకటీ, అరా పేజీలు అచ్చేసిన సందర్భాలు కొన్నున్నాయి. ఇంకా ఎవరిపైనా మరుగున పడి ఉన్నాయేమో తెలియదు. విజ్ఞులు తెలిపితే చేర్చుకోవచ్చు. ఇతర భాషల్లో కూడా ఒక్కో కవి కవితలు-చేతిరాతలతో... అవీ కొందరివి మాత్రమే -- కనిపిస్తున్నాయి తప్ప ఇంతకాల వ్యవధిలో ఇంత మందివి ఇంత కవితా వైవిధ్యం - వస్తువైవిధ్యం ఉన్న సంకలనాలు లేవు. అలా ఓ ప్రయత్నం తెలుగులో చేద్దాం అన్నదే ఈ వర్క్‌షాప్ ఆవిర్భావానికి కారణమైంది.

ఏ కవి, చిత్తు ప్రతి దాచి వుంచుకుంటాడు? ఓ తడవ తన రచన అచ్చేం తర్వాత చిత్తుతో పనేంటి? - ఇలాంటి సిల్లీ ఆలోచన నీ కెవరిచ్చారన్నాడో మిత్రుడు. అసలు ఇలా దాచుకోవటం ఓ ఫ్యూడల్ ఆచరణ అన్నాడు మరో విప్లవ దోస్తు. కవులు సాధారణంగా తమ స్పందనకు అక్షర రూపం స్పష్టంగా మనసులో వచ్చిం తర్వాతే కాగితం మీద పెడ్తారు. అందువల్ల తుడుపులూ - మార్పులూ ఉండవన్నారు ఇంకొందరు కవులు.

ఇవన్నీ అంతో ఇంతో నిజమే కావచ్చు. అయినా ఈ ప్రయత్నం సాగించా లనుకున్నాను. ఈ సంకలనంలో నార్ల, పరాభి, బెల్లంకొండ రామదాసు, సి.నారె, ఇంద్రగంటి శ్రీకాంతశర్మ, నగ్నమునుల కవితలు బహుశా రచన నాకిచ్చేవరకూ అచ్చుకాలేదు. త్రిపురనేని రామస్వామి చౌదరి గారిది అచ్చుకాని అసంపూర్ణ రచన. సౌందర నందంపై అనవసర వాగ్వివాదం మొదలైనపుడు తన మిత్రుడు గూడూరి నమశ్శివాయ గారికి పింగళివారు బాధతో రాసిన ఉత్తరంలోది వారి కవిత. ఏటుకూరి వెంకట నర్సయ్య గారి కవితలు, వారు కవిత్వాన్ని సాధన చేస్తున్న తొలి రోజుల్లోవిలా వున్నాయి.

భావ కవిత్వకాలంలోనూ - అవధాన కవిత్వం ప్రజలను పుర్రూతలూగిస్తున్న కాలంలోనూ కవులకు చిత్తు - సాపుల కంతగా భేదం కనిపించదు. పద్య

రచన మీద పట్టుండడం, తాము స్వీకరించదలచిన వస్తువు ఏ గందరగోళం లేకుండా స్పష్టంగా కనిపిస్తూండడం, ధారణాశక్తి అలవరచుకొన్నందున రాసేదాకా గుర్తుండడం కారణాలు కావచ్చు. తాము రాయాలనుకున్న కవిత మనస్సులోనే భట్టీయం వేసి, రాయడం మొదలెడ్తే కూడా కొట్టివేతలకు ఆస్కారం ఉండదు. ఇతర భాషల నుండి తెలుగులోకి అనువాదం చేస్తున్న సందర్భాల్లో ఇలాటి చేర్పులూ, మార్పులూ చూడగలం. సినిమా పాటల సందర్భంలో ట్యూను దృష్టిలో ఉంటుంది - కనుక అప్పుడూ ఇలాంటివి జరుగుతుంటాయి. అయితే అన్ని ఊహలకూ - వాదాలకూ అపవాదాలు కూడా ఇందులో ఉన్నాయి.

సర్వశ్రీ, అజంతా, ఇస్మాయిల్, అరిపిరాల విశ్వం లాంటి కవులు ఒక్కో కవిత రాయడానికి కనీసం నెలల తరబడి ఆలోచించి, పదాల నెన్ను కొని, మనసులోనే తుది రూపందాకా ఆగి అప్పుడు కలంచేపడ్తారట. దాశరథి, శివారెడ్డి, శివసాగర్లు ఒక్కో రచనకు మూడు - నాలుగు చిత్తు ప్రతులు తయారుచేసుకొని, అచ్చైనా వాటి గురించి ఆలోచిస్తూనే మలిరూపం చెక్కుతారట. భావకవిత్వం కాలంలో మొదలెట్టి ఇటీవలి వరకూ రచన చేసిన శ్రీశ్రీ, శ్రీరంగం నారాయణ బాబు లాంటి వాళ్ళు మొదట్లో తుడుపుల్లేకుండా రాసేవాళ్ళనీ, తర్వాత మార్పులూ చేర్పులూ చేయటం గమనించాననీ అబ్బూరి వరదరాజేశ్వరరావు గారి సాక్ష్యం. ఇటీవలి యువకవుల్లో ఈ రెండూ కనిపిస్తున్నాయి.

'ముఖ్యంగా కళ సామూహికం' అన్న తాత్వికత వున్న కవుల్లో - అభ్యుదయ రచయితల ఉద్యమం, దిగంబర, పైగంబర, విప్లవ రచయితల ఉద్యమాల స్ఫూర్తి ఉన్న వాళ్ళలో - ఇలాటి సవరింపులు చాలా ఉన్నాయి. జ్వాలాముఖి, నగ్నమునిలాంటి వాళ్ళు ఒక్కో రచనకు అనేక చిత్తులు రాసే అలవాటు న్నవాళ్ళు. అనుభూతివాద కవుల్లో కొద్దిపాటి సవరింపులే కనిపిస్తున్నాయి. పదాల కోసం తపన పడి, శైలికి అందాలు కూర్చటం కృష్ణశాస్త్రి, కరుణశ్రీ, ఆత్రేయల్లో చూడవచ్చు. కవి-సంపాదకుల, సంపాదక-కవుల రచనల్లో వైవిధ్యం స్ఫుటంగా చూడవచ్చు. కృష్ణశాస్త్రి అంత్యప్రాసల పదాలు ముందు రాసుకొని; చరణాలు పూరిస్తారని డా. నిర్మలగారి సమాచారం. సాధారణ వచనాన్ని కవిత్వీకరించే నేర్పు ఆత్రేయలో చూడగలం.

అసలీ చిత్తుసాపుల ప్రమేయం ఎందుకొస్తుంది?

కవి ఆలోచనకూ - ఆలోచన అక్షర రూపం తీసుకోడానికీ - అది పాఠకుల కళ్ళ ముందు ప్రత్యక్షం కావడానికీ చాలా దశలు అధిగమించాల్సి

వుంటుంది. కవి ఓ ఘటన, చూసింతర్వాత వెంటనే స్పందించవచ్చు. ఆలస్యంగా స్పందించవచ్చు. చాలా కాలం తర్వాత కావచ్చు. అసలు ఆ విషయం మరిచేపోవచ్చు. స్పందించటమంటూ జరిగితే ఎప్పుడూ? ఎలా? తన స్పందనను పాఠకుల కందిస్తాడన్నది ఆలోచించాలి. ఆ ఘటనకు తన అనుభూతి ఎలా వుందో పాఠకులకు చెప్పడం అవసరం, అని కవి అనుకోవాలి. దాని వల్ల ఘటనకో, పాఠకులకో, కనీసం తనకో, కొద్దిపాటి ఆవశ్యకత అన్నా ఉందన్న నమ్మకం అతనికి కల్గాలి. తన స్పందనకు అక్షర రూపం ఇవ్వంది తాను బతకలేని ఆవేదనకు గురవగలనన్న తపనా అతనికి ఉండి ఉండాలి. దీన్నే కొందరు కవి కవితాగ్నిలో దగ్ధం కావాలి. పుటం పెట్టుకోవాలి. అప్పడే అతని రచన కవిత్వం అవగలదని అంటూంటారు.

కవుల్లో ప్రధానంగా రెండు రకాలు కనిపిస్తారు. "తాను కవిత్వం రాయాలి కనుక రాస్తాను" అని రాసేవారు "తాను రాసే దానివల్ల సమాజానికి లాభం ఉంటుంది" అని రాసేవారు. ఈనాడు మొదటి కోవ కవులను వెతుక్కోవాలి. అడుగడుగునా కనిపించేది రెండో కోవ కవులు. ఎప్పుడైతే తన రచన తన కోసం కాదనుకొన్నాడో - వెంటనే వచ్చేది; అయితే ఎవరికోసం అన్న ప్రశ్న? సమాజం మొత్తానికీ ఏ ఒక్క రచయిత రచనా అందిన దాఖలాలు లేవు. అన్నపుడు రచన సమాజంలోని ఏ వర్గం కోసం? కొన్ని ఘటనలు సమాజం మొత్తానికీ చెందినవై ఉంటాయి. కొన్ని కొన్ని ఏవో కొన్ని వర్గాలకో, ఒక వర్గానికో మాత్రం చెందినవయి ఉంటాయి. అయినా కవి సమాజం మొత్తానికీ ఉపయోగపడే రచన చెయ్యలేడు.

ఇక్కడే కవి - ఒక ఘటనకు తన స్పందన ఏ వర్గానికెళ్ళాలో నిర్ణయించుకుంటాడు. ఆ వర్గ ఆలోచనలనూ తానందించేదాన్ని స్వీకరించగల శక్తి యుక్తులనూ, వారి సామాజిక అవగాహననూ, వారి సాంస్కృతిక స్థాయినీ, అంచనా వేసుకొంటాడు. తన రచనను రూపొందిస్తాడు.

ఈ ప్రాసెస్‌లో కవిత అనేక మార్పులకూ చేర్పులకూ, పాఠాంతరాలకూ గురవుతుంది. కొందరి కవుల విషయంలో ఇదంతా మనసులో జరిగితే, మరి కొందరి విషయంలో కాగితం మీద జరుగుతుంది. తాను పెరిగిన సామాజిక సాంస్కృతిక స్థాయిలో – మొదటి దశలో స్పందించిన కవి, తన రచన ఉద్దేశించిన పాఠకుల స్థాయి ననుసరించి పదాల ఎంపికనూ, ఎన్నుకున్న పదాల పొందికనూ రెండోదశలో రూపొందిస్తాడు. ఈ క్రమంలో కవిత రూపాంతరాలకు గురవుతుంది.

కొందరు కవుల తొలి రూపాల్లో కొట్టివేతలు గమనిస్తే ఓ అంశం తడ్తుంది. ఆ వాక్యాన్ని లేదా పదాన్ని ఓ గీతతో కొట్టేయ తగ్గ చోట్ల, అక్షరాలు

కనబడకుండా ఉండేలా పది పదిహేను సార్లు కసిగా కొట్టేసిన సందర్భాలున్నాయి. బహుశ ఆ కవి - తొలి రూపం నచ్చక ప్రత్యామ్నాయాన్ని మనసులో ఆలోచించుకొంటూనే తొలి రూపాన్ని కొట్టేస్తూ - ఆలోచిస్తూ - సరైంది తట్టేదాకా కలం ఆడిస్తూనే ఉండి వుంటాడు. అంటే కవి తన కవితను గురించి అన్ని వేళలా ఎన్నో రకాలుగా ఆలోచిస్తూంటాడనిపిస్తుంది.

ఇంగ్లీషులో మనకు ఎమిలీ డికెన్‌సన్ కవితల వాల్యూములు ఆమె చేతి రాతతో అచ్చేసినవి కనిపిస్తాయి. ఆమెకు చిత్తు కాగితాల మీదా, రసీదుల వెనకా, పుస్తకాల అట్టల మీదా రాసే అలవాటు. వాటన్నిటినీ మళ్ళీ అనేక పర్యాయాలు ఆమె తిరగరాసేది. వాటిని సంకలనం చేసి ఆర్.డబ్ల్యూ. ఫ్రాంక్లిన్ 1914లో ప్రచురించాడు. ఎడ్గార్ ఎలెన్ పో కవితలనన్నిటినీ కాదు గానీ, కొన్నిటిని ఇలాగే థామస్ ఆలివ్ మాబట్ సంకలనం చేసి 1969లో ప్రచురించాడు. అలాగే ఎడ్వర్డ్ టేలర్ కవితలను డోనాల్డ్. ఇ.స్టాఫర్డ్ సంకలనం చేసి 1960లో ప్రచురించటం జరిగింది.

టి.యస్. ఇలియట్ 'క్వార్‌టెట్స్'ను రచయితే చేసిన చాలా మార్పులతో చేర్పులతో సంకలనం చేసి ప్రచురించటం తెలిసిందే! అలాగే కీట్స్ రచనల తొలి రచనల ప్రతుల సంకలనాలూ ఉన్నాయి. ఇలాంటిదే "Thirteen ways of Looking at a Bird" అన్న కవిత 13 విధాల ప్రతుల సంకలనం కూడా నూ. వాల్ట్ విట్‌మన్ 'బ్లూబుక్'లో 'Leaves of Grass' కు రచయిత చేసిన అన్ని మార్పులనూ తిరగరాయడాలనూ కలిపి అచ్చేసిన విషయం తెలిసిందే.

రిచర్డ్ బాష్ రాసిన నవల "ఇల్యూజన్స్ ది ఎడ్వంచర్స్ ఆఫ్ ఎ రిలక్టెంట్ మెస్సయా'లో మొదటి ప్రకరణం అంతా రచయిత చేతి రాతతోనూ, మిగిలినవి మామూలు అచ్చుతోనూ కలిపి అచ్చేశారు. (1977) ఇలా హోలో గ్రాఫ్ మాన్యుస్క్రిప్టులను అధ్యయనం చెయ్యటం, ప్రత్యేక కవుల రచనలను సంకలనం చెయ్యటం అన్నది ఇంగ్లీషులో శాస్త్రీయంగా అభివృద్ధి చెందింది. పలువురు కవుల చేతిరాతల సంకలనాలు విడివిడిగా కనిపిస్తాయి. ముఖ్యంగా ఆ కవులు వాడిన పదాలలో మార్పుల నుండీ, పన్‌క్చ్యుయేషన్ మార్కుల వినియోగంలోని వైవిధ్యాల, వైరుధ్యాల వరకూ సంకలన కర్తలు అధ్యయనం చేసి అందించిన దాఖలాలున్నాయి. అయితే అనేకుల రచనలను ఇలా కరెక్షన్స్ హోలోగ్రాఫ్‌లుగా ఓ సంపుటిలో సంకలనం చేసిన భోగట్టా నా ప్రయత్నంలో కనిపించలేదు. ప్రధానంగా బ్రిటీషు కవులకన్నా, అమెరికన్ కవుల రచనల మీద ఇలాటి అధ్యయనం బాగా సాగినట్టు అనిపిస్తోంది. హిందీ రచయితలలో మహాదేవివర్మ 'దీప్‌శిఖా' ఆమె చేతిరాతతో అచ్చయింది. ఆమె రచనల్లో సామాన్యంగా తుడుపులుండవు. ఆ కవితలకు చక్కని చిత్రాలు కూడా

గోపాల్ అన్న వ్యక్తి చేత వేయించి ఓ సంకలనంగా ముద్రించారు. అలాగే జయశంకర్ ప్రసాద్, 'అఁసూఁ' అన్న తన కవితను మూడు పర్యాయాలు మార్చి రాసి 1923, 1933, 1980 సంవత్సరాలలో చేతిరాతల ప్రతులుగా ముద్రించటం జరిగింది. కవిచూపులో వచ్చిన మార్పుకూడా మనకు ఆ కవితలో కనిపిస్తుంది. తొలి ప్రతిలో జయశంకర్ భౌతిక ప్రేమను ప్రతిపాదించటం, చివరి ప్రతిలో ఆధ్యాత్మిక భావాలతో నింపటం మనం గమనిస్తాం. అలాగే వారి ప్రసిద్ధ రచన 'కామాయని' కావ్యాన్ని ఆయన మొదట మార్వాడీ లెక్కలు రాసే పుస్తకాల కాయితాల మీద రాశాడు. మార్పులు - చేర్పులతో వారి చేతి రాతతో తర్వాత జయశంకర్ కుమారుడు రత్నశంకర్ భారతీ భండార్ ప్రచురణాలయం ద్వారా అచ్చేశారు.

కామాయని

జయశంకర్ ప్రసాద్

1889 - 1937

అలాగే ప్రముఖ కవి సూర్యకాంత్ త్రిపాఠీ 'నిరాలా' కవితలు ఒకటీ అరా వారి చేతిరాతలతో అక్కడక్కడా అచ్చయ్యాయి. తుడుపులూ కొట్టి వేతలతో అచ్చయిన కొద్ది కవితల్లో ఈ రచన ఒకటి.

पत्रोत्कंठित जीवन का विष बुझा हुआ है,
आशा का प्रदीप जलता है, हृदय-कुंज में,
अन्धकार पथ एक रश्मि से सुझा हुआ है
दिङ्निर्णय ध्रुव से जैसे नक्षत्र पुंज में।
लीला का संवरण-समय फूलों का जैसे
फलों फले या झरे अफल, पातों के ऊपर,
सिद्ध योगियों जैसे या साधारण मानव,
ताक रहा है भीष्म शरों की कठिन सेज पर।
स्निग्ध हो चुका है निदाघ, वर्षा भी कर्षित,
कल शारद कल्य की, हेम लोमों आच्छादित,
शिशिर भिद्य, बौरा वसन्त आमों आमोदित;
बीत चुका है दिक्चुम्बित चतुरङ्ग, काव्य, गति
यति वाला, ध्वनि, अलङ्कार, रस, राग बन्ध के
वाद्य छन्द के रणित गणित छुट चुके हाथ से
क्रीड़ाएँ व्रीड़ा में परिणत। मल्ल भल्ल की
मारें मूर्छित हुईं, निशाने चूक गये हैं।
झूल चुकी है खाल ढाल की तरह तनी थी।
पुनः सवेरा एक और फेरा है जी का।

निराला की अन्तिम कविता

1899-1961

ఇది నిరాలాజీ కవితా సంకలనాల్లో ఎందులోనూ చేరినట్టు లేదని ఆచార్య చక్రవర్తిగారి (హిందీ డిపార్టుమెంటు రిటైర్డ్ ప్రొఫెసర్, ఉస్మానియా విశ్వ విద్యాలయం) అభిప్రాయం. హిందీలోని సుమిత్రానందన్ పంత్ వంటి సుప్రసిద్ధ కవుల చేతిరాతల ప్రతులను కొన్నిటిని సేకరించి 'హిందీ లేఖకోంకీ వాటీ' అంటూ అలహాబాద్ మ్యూజియంలో భద్రపర్చారు.

బెంగాలీలో రవీంద్రుని రచనలను అధ్యయనం చేస్తే, వారి కవితల చేతిరాతల ప్రతుల్లో తుడుపులూ అవీ కనబడుతూ -- మధ్యమధ్యలో కొన్ని చిత్రాలు కూడా ఉండటం గమనిస్తాం. సరైన పదం-వాక్యం తట్టే లోపున బొమ్మలు గీస్తుంటాడన్న మాట విశ్వకవి. ఈ లక్షణాన్ని మనం అడవి బాపిరాజుగారి రచనల్లో చూడవచ్చు. ఆ మధ్య దక్షిణ భారత హిందీ ప్రచార సభ వాళ్ళు, కొందరు హిందీ కవుల జాతీయ నాయకుల చేతిరాతలను 'లిఖావట్ కే నమూనే' అన్న చిన్న సంకలనంగా తెచ్చారు. ఇక ఉర్దూలో కవులే 'కాతిబ్'లుగా ఉండే సంప్రదాయం అక్కడక్కడా ఉన్నందువల్ల వ్యక్తిగత కవుల చేతిరాతల సంకలనాలున్నాయి.

మరాఠీ, తమిళం, కన్నడ, మలయాళం భాషల్లో కూడా హోలోగ్రాఫ్ మాన్యుస్క్రిప్టు సంకలనాలు లేవనే తెలుస్తోంది. అయినా తీవ్రంగా పరిశోధిస్తే వ్యక్తిగతంగా కవులవి ఉండవచ్చు. కానీ పలువురు కవుల సంకలనాల జోలికెవరూ పోయినట్టు కనిపించదు.

తెలుగులో 'చంద్రిక' అన్న మాసపత్రిక సంపాదకులు శ్రీదోమా వెంకటస్వామి గుప్త, శ్రీబులుసు వెంకటరమణయ్యలు 1934లో, హస్తాక్షరి ముద్రాక్షరి, అన్న శీర్షిక కింద ప్రముఖ తెలుగు కవుల సంతకాలను ముద్రించినట్లు తెలుస్తోంది. అందులో శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రి, గిడుగు రామ్మూర్తి, చెళ్ళపిళ్ళ ఇంకా మరికొందరి చేవ్రాలున్నాయి. ఆ తర్వాత తెలుగు కవుల - రచయితల మీద పరిశోధన చేసిన వాళ్ళు, తమ సిద్ధాంత అధ్యయన గ్రంథాల్లో వారి చేతిరాతల నమూనాలను ఓ పేజీలో అచ్చేస్తూండటం కనిపిస్తుంది. 'హితకారి' అన్న ఓ పంజాబీ మిత్రుడు, వివిధ భారతీయ భాషల సమకాలిక కవులనూ చేతిరాతలతో కవితలను పంపమని అర్థిస్తూ సేకరించి భద్రపరచుకోడం ఓ హాబీగా చేసుకొన్నాడని శ్రీ నిఖిలేశ్వర్ భోగట్టా. ఇదీ నా వాకబులో అందిన హోలోగ్రాఫ్ మాన్యుస్క్రిప్టుల సమాచారం.

ఎవరు? ఎందుకు? ఎలా?

ఈ పథకాన్ని గురించి కొంతమంది మిత్రులతో కలిసి ఆలోచించినప్పుడు అనుమానంతో అంగీకరిస్తూ ముందడుగెయ్యమన్నారు. రచన అచ్చు పడ్డ తర్వాత సరిదిద్దిన చిత్తు ప్రతులు ఏ రచయిత దాస్తాడు? కనుక అవి దొరకటం అసాధ్యం అన్నారు కొందరు. ఇది కొత్త ఆలోచన -- గొప్పగానే ఉండవచ్చు — కానిమ్మన్నవాళ్ళు చాలా కొద్ది మంది. కొత్తదయిందల్లా గొప్పది కాకపోవచ్చు నన్న అనుమానం నాకుంది. అయితే ఇదొక చిన్న

కొత్త ప్రయోగం. కవులను ఎలా ఎన్నుకోవాలన్నది ఓ చిక్కు ప్రశ్న. అన్ని సాహిత్య ఉద్యమాల ప్రతినిధులు, రాజకీయ ఉద్యమాల ప్రతినిధులు, ఎందులోనూ చేరకుండా తమ ధోరణిలో తాము కవిత్వం రాసుకొన్నవారూ, జాతీయ ఉద్యమం, అధునాతన ప్రజా ఉద్యమాల్లో పాల్గొన్న వాళ్ళూ, జంటకవుల ప్రతినిధులూ ఉండాలని అనుకొన్నా. అలాగే అయా ప్రధాన భాషల నుండి చేసిన అనువాద రచనల కవులూ ఉండటం అవసరమని భావించా. అధునికుల్లో... తమ కవితా సంకలనాలను వెలువరించి, సాహితీ విమర్శల్లో ప్రస్తావన కొచ్చిన యువకవులను స్వీకరించడం బావుంటుందను కున్నా. ఓ శతాబ్దం అన్నది దృష్టిలో వుంచుకొని 1862 (గురజాడ జన్మసంవత్సరం) నుండి 1962 వరకు జన్మ సంవత్సరాలున్న వారికి మాత్రమే పరిమితమయ్యా. పథకం సిద్ధం చేసుకొని 1992 అగస్టులో రచయితలకు రెండేసి కవితలను పంపమని విజ్ఞప్తి పంపడంతో కృషి ఆరం భించా. వస్తువులో వైవిధ్యం కోసం ప్రయత్నించా. అయా కవులకు సహజంగా ప్రసిద్ధి తెచ్చిన ప్రక్రియలొదిలేసి, ఇతరాల కోసం ప్రయత్నించా. శ్రీశ్రీది "దాహం దాహం" అన్న సినిమా కోసం చేసిన రచన, కొస రాజు, అనిసెట్టిల పద్యాలు తీసుకున్నా. పద్య-గేయ-వచనకవిత-మినీకవితల రచయితలుండేలా, పిల్లలకోసం రాసే కవులూ ఉండేలా జాగ్రత్తపడ్డా. ఇంత చేసినా కొందరు ప్రసిద్ధులు చేరకనూ ఉండవచ్చు. ప్రసిద్ధులు చేరినా వారి ప్రసిద్ధ రచనలు చేరకనూ ఉండవచ్చు. కొన్ని తరాలకు ప్రాతినిధ్యం లేకనూ పోవచ్చు. కొందరు... ప్రసిద్ధులనుకొన్న కవులిందులో కనబడకనూపోవచ్చు. చేర్చిన వారిలో కొందరు, కొందరికి ప్రసిద్ధులు కాకనూపోవచ్చు. పాఠకుల్లో కొందరికి తమ అభిమాన కవుల కిందులో చోటు దొరకలేదే అని కోపమూ రావచ్చు. కొందరిందులో ఉండకుంటే బాగుండేదనిపించనూ వచ్చు. క్షమిం చమని అందరినీ కోరుతూ నా పరిమితులనూ - ఆర్థిక వనరులనూ గమనించమని సవినయంగా ప్రార్థిస్తున్నా.

నాకే - కవికొండల, తల్లావఝుల, బసవరాజు, చావలి బంగారమ్మ, విశ్వ సుందరమ్మ, ముద్దుకృష్ణ, విద్వాన్ విశ్వం, జరుక్‌శాస్త్రి, కాటూరి, పిలకా గణపతి శాస్త్రి, సుంకర - లాంటి ప్రముఖుల రచనలు; ప్రయత్నించి కూడా సేకరించలేక పోయానే అన్న బాధ వుంది. అధునికుల్లో కొందరు సహకరించలేదు. ఒక సాహితీ సంస్థ ఓ తీర్మానం ద్వారా సహకరించకూడ దని నిశ్చయించుకున్నట్టు తెలిసింది. కొందరు వ్యక్తులు "ఈ హిస్టారికల్ డాక్యుమెంటేషన్" అర్థం చేసుకోలేక శాపనార్థాలూ పెట్టారు. కొందరు హుంకరించారు. ఇంకొందరు అహంకరించారు.

ఏమిటీ దీని లాభం?

కాలాన్ని బట్టి సమస్యలెలాటివో గమనించవచ్చు. ఆయా సమస్యలకు ఆయా కాలాల్లో కవులెలా స్పందించారో ఏయే డిక్షన్ ద్వారా వ్యక్తీకరించారో తెలుసుకోవచ్చు.

కాలాన్నీ, వ్యక్తులనూ, సమస్యలనూ అనుసరించి ప్రథమ స్పందన ఎలా వుందో, చివరిగా అచ్చుకెళ్ళినప్పటికి ఎలా మారిందో, దానికి కారణాలేమై ఉండవచ్చో అధ్యయనం చెయ్యవచ్చు.

కవిత రూపాంతరం చెందటానికి వ్యక్తిగా కాక, కవి మానసిక అవస్థలు కారణమా - లేక సమస్యలను సాధారణీకరించడంలో, కవి చూపులో వచ్చిన పరిణామాలు కారణమా అన్నదీ తేల్చుకోవచ్చు. కవిని పాఠకుల దగ్గరకు చేర్చే ఆ కవి కవిత మీద, కవి-పాఠకుల, పరస్పర ప్రభావాలెలా ఉన్నాయన్న అంశాన్నీ సూక్ష్మంగా పరిశీలించవచ్చు.

కవులు తీసుకున్న ప్రతీకలు, ఉపయోగించిన తీరు, రూపాంతరీకరణలో వచ్చిన మార్పులు, కారణాలు పరిశీలించవచ్చు. ఉదాహరణకు చెట్టు, సూర్యుడు, అడవి, సముద్రం వంటివి కాలక్రమంగా కవుల చేతుల్లో ఎలా మార్పులు చెందుతూ వచ్చాయో పరిశీలకులు గమనించవచ్చు.

సమస్యకు కవి స్పందించిన తీరునూ-తీవ్రతనూ - సమయాన్నీ అనుసరించి అతని చేతిరాత మీద వాటి ప్రభావం ఎలా పడిందీ అధ్యయనం చెయ్యవచ్చు.

ముఖ్యంగా కాలాన్ని బట్టీ, ప్రాంతాన్ని బట్టీ, కవికున్న సామాజిక సాంస్కృతిక పరమైన స్థాయిని బట్టీ, చేతిరాతలనూ - మానసిక దశలనూ పరిశోధించ వచ్చు.

అదే విధంగా వాక్య నిర్మాణాన్ని, పదబంధాల వినియోగాన్ని, భావచిత్రాలు ఉపయోగించే తీరును, కవికీ పాఠకుడికీ మధ్య ఉన్న సంబంధాలనూ సునిశితంగా తెలుసుకోవచ్చు. శైలీ నిర్మాణ వైవిధ్యాలను పసిగట్టవచ్చు. లోతులు తెలుసుకోగల వారికి ఆలోతులు ఎక్కడున్నాయో చూపించితే చాలుకదా!

ఈ సందర్భంలో ఓ సూచన. తెలుగు విశ్వవిద్యాలయం, తెలుగుకవుల కావ్యగానం ఆడియో కాసెట్స్ చేసి భద్రపరిస్తే ఈ డాక్యుమెంటేషన్‌ను మరో అడుగు ముందుకు తీసికెళ్ళినట్టవుతుంది.

వీళ్ళే కలిసి రాకపోతే

హోలోగ్రాఫ్‌ల సమాచార సేకరణలో, హైదరాబాదులోని 'సెంట్రల్ ఇన్‌స్టి ట్యూట్ ఆఫ్ ఇంగ్లీషు అండ్ ఫారెన్ లాంగ్వేజెస్', గ్రంధాలయం అధికారి డా. జగ్గారావు; 'అమెరికన్ స్టడీస్ అండ్ రిసెర్చి సెంటర్' ఉపగ్రంధాల యాధికారి డా. తాహిర్ హుస్సేన్, మిత్రులు శ్రీ విష్ణుకుమార్; బ్రిటిషు లైబ్రరీ గ్రంధాలయాధికారులూ ఎక్కువగా సాయపడ్డారు.

ఈ పథకానికి ఆలోచన వచ్చిందగ్గర నుంచీ చర్చోపచర్చల్లో పాల్గొంటూ, కవుల జాబితా తయారీలోనూ, ఎన్నుకోవాల్సిన పద్ధతులను నిర్ణయించుకోవ టంలోనూ, అన్నిదశల్లో మిత్రుడు డా. దేవరాజు మహారాజు తోడ్పడ్డారు. అలాగే, మధ్యలో కల్సినా, చివరివరకూ మాతో నడిచింది మిత్రుడు శిలా వీర్రాజుగారు.

రచనల సేకరణలో, పలువురు కవులూ, ఆయా కవుల శ్రీమతులూ, కుమా రులూ, కుమార్తెలూ, బంధువులూ, అభిమానులూ, పరిశోధక విద్యార్థులూ సాయపడ్డారు. సమకాలిక సోదర రచయితలందరూ తమవీ, ఇతరులవీ రచన లందించి తోడ్పడ్డారు. ముఖ్యంగా శ్రీ అబ్బూరి వరద రాజేశ్వరరావు, శ్రీ ఆరుద్ర, శ్రీ మల్లిక్, శ్రీ విరియాల లక్ష్మీపతి, శ్రీ వై.వి. కృష్ణారావు (ECIL)ల సహాయం మరువలేనిది. అలాగే డా. జయధీర్ తిర్మల్‌రావు -- సర్వశ్రీ వంగపండు ప్రసాదరావు, గద్దర్, భూపాల్‌ల రచనలను - నాకందించారు. పత్రికల్లో ప్రకటనలు చూసి, జాషువాగారి రచన సేకరించి పంపింది మిత్రుడు శ్రీచల్లా రామఫణి. ఇలా చెప్పుకోవాలంటే ప్రతి కవి రచన సేకరణ వెనకా అనేకుల సాయం వుంది. రచన ఒకరూ, ఫొటో వేరొకరూ, సంతకం మరొకరు అందించిన ఉదాహరణలూ ఉన్నాయి. [అయినా "గరిమెళ్ళ" సంతకం అలభ్యమే అయింది].

వీరందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు.

ఇందులోని కవుల్లో చాలామంది పెన్సిళ్లతోనూ, రకరకాల కలాలతోనూ, రంగురంగుల సిరాలతోనూ రాసినవాళ్లున్నారు. రైల్వే రిజర్వేషన్ కాగితాల మీద, శుభలేఖల వెనక, డైరీల మీద, చిన్నచిన్న కాగితాలపైన, అనేక సైజుల కాగితాల్లోనూ కొందరు రాశారు. ఇవన్నీ ఎప్పుడో రాశారు కనుక, చాలా కాగితాలు ముడతలు పడి — రంగులు మారి -- చినిగి ఉన్నాయి. వీటన్నిటినీ ఒక అచ్చు పథకం కిందికి తీసుకొని రావడానికీ వీలైనంత స్ఫుటంగా అచ్చులో కన్పించేలా చేయడానికీ ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నా

కొన్నిచోట్ల సఫలీకృతులం కాలేకపోయి ఉండవచ్చు. దీన్ని గమనించమని పాఠకులకు విజ్ఞప్తి.

శ్రీశ్రీ స్మారక సంస్థ, ఆంధ్రప్రదేశ్ అభ్యుదయ రచయితల సంఘం మీద గౌరవంతోనూ, నాపట్ల ఆత్మీయతతోనూ, ఈ కృషి ఎడల అభిమానం తోనూ, ఈ గ్రంథం ప్రచురణకు చాలావరకు ఆర్థిక సహాయాన్నందించిన సాహితీ మిత్రులు పి.పాపారావుగారి కుటుంబానికీ, మిత్రులు జ్ఞానయ్యగారి దంపతులకూ, నర్రా కోటయ్యగారికీ, పరుచూరి హనుమంతరావు, సీతాల క్ష్మిగార్లకీ, మిత్రులు సుధాకర్ కుండే, ఎ.పుల్లారెడ్డి, బి.సి.హెచ్. వెంకట సుబ్బయ్య, బి. విజయకుమార్, యస్.వి. నాయుడుగార్లకీ ఇతర అధ్యాపక మిత్రులకూ ధన్యవాదాలు. నా యీ కృషి కొనసాగటానికి మా సిగ్నోడియా కళాశాల ప్రిన్సిపాల్, తోటి అధ్యాపక మిత్రుల సహకారం అంతా ఇంతా కాదు. సాహిత్యం అంటే అది ఏ భాషదైనా కానివ్వండి ఉత్సాహం చూపిస్తూ నిత్యం నా వెంటనడిచే మిత్రుడు ఉర్దూ, అరబిక్, పర్షియన్ భాషల్తో పరిచయం ఉన్న డా. సురేష్‌దత్ అవస్థికి కృతజ్ఞతలు చెప్పటం నా వీపు నేను చరుచుకోవటమే. రాతపనుల్లో రీసెర్చిస్కాలర్ సి.హెచ్. ఆంథొనీ సాయంచేశాడు.

ఈ పథకం ఆలోచనలను ఆచరణ రూపంలోకి తేవడంలో విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, మేనేజరు మిత్రుడు శ్రీ పి. రాజేశ్వరరావు నా సహచరుడుగా లేకుంటే, అక్కడి సిబ్బంది సహకారం అందివ్వకుంటే ఈ సంకలనం ఇలా వచ్చేది కాదు.

అలాగే నా శ్రీమతి కుసుమ సహకారం, ఓర్పు నన్ను వెన్నంటే ఉన్నాయి.

ఇన్నీ ఉన్నా శ్రీశ్రీ స్మారక సంస్థ సభ్యులూ, ఆంధ్రప్రదేశ్ అభ్యుదయ రచయితల సంఘం సభ్యులూ, నా ఆలోచనలను పంచుకొని వెన్నుతట్టకపోతే, అడుగు ముందుకు వేయగలిగేవాణ్ణి కాదు. వీరందరికీ... ఇంకా పలువురు సహృదయులకూ కృతజ్ఞతలు చెప్పటం నా బాధ్యత.

బాగోగులు నిర్ణయించాల్సిన వాళ్లు మీరే. ఓ కొత్త ప్రయోగం దిశలో ఇదో చిన్న ప్రయత్నం. ఓ కవి ఓ సందర్భంలో అన్నట్టు -- చూడగలిగిన కన్నుండాలే కానీ వస్తువుకు లోపం లేదు -- నేటి కవులకు, సమస్యలు ఆందోళనలుంటే తప్ప, ప్రేరణ రాదంటే నేటి సమాజం సమస్యల వలయాలమయం. నిత్యం ఘర్షిస్తూన్న జనమయం. అయినా రచనలో ఉండా ల్సినంతగా కవితాత్మకత కనిపించటం లేదు. ఏ దృశ్యా దృశ్యవ్యక్తుల్లో

యువకవుల సొంత గొంతుకల్లోని సహజత్వాన్ని ఏపుగా ఎదగనీయకుండా చేస్తున్నారేమోనని భయమేస్తోంది.

అందుకే చాలా మంది కవులూ, చాలా రచనలూ కనిపిస్తున్నా; మంచి కవులకోసం, మంచి కవిత కోసం వెతుక్కోవాల్సి వస్తోంది. అభ్యాసం లేనందుకా? అధ్యయనం కొరవడినందుకా? అన్వయం లోపించినందుకా? అర్జంటుగా -- కవిగా చెలామణి కావాలన్న తపన పెరిగినందుకా? సంక్లిష్ట సామాజిక నేపథ్యం, కవులను తమ రచనలపై మరోసారి దృష్టి సారించే అవకాశం కల్పించక పోతున్నందుకా? అన్నిటికీ తోడు... అలసత్వం వెంబడిస్తున్నందుకా? అందరం ఆలోచించాల్సిన అంశం. ప్రతిధ్వనులను పరిహరించి వైవిధ్యాలను ఆహ్వానించాల్సిన సమయం వచ్చింది.

ఏటుకూరి ప్రసాద్



దంపతి కవిత*

[illegible] ఐక్యమౌదామె?
ఆమబ్బు యీమబ్బు
ఆకాశమధ్యాన
[illegible] అల్లుకున్నట్లు మన
మైక్యమౌదామె?
ఆతీగె యీతీగె
అడివి పొదరింటిలో
అల్లుకున్నట్లు మన
మైక్యమౌదామె?
ఆవాగు యీవాగు
అద్దాలకోనలో
యేకమైనట్లు మన
మైక్యమౌదామె?
ఆమాట యీమాట
అర్థాంతరాలలో
పొత్తుకలిసినట్లు మన
మైక్యమౌదామె?

బసవరాజు వేంకటప్పారావు.

[illegible]

[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]

బసవరాజు రాజ్యలక్ష్మమ్మ

---

* కవి దంపతుల కవితలు పుస్తకం అచ్చు పూర్తయింతర్వాత అందాయి. వదలడం ఎలా! అందుకే ఇలా. (సం)

పొయిట్రీ వర్క్‌షాప్

ఏ కవి.. ఎక్కడ.. ఎలా ?

• ఈ శీర్షికలు సంపాదకుడు పెట్టినవి.



బాధ
కవిత్వానికి
పర్యాయపదం

ప్రాం శ్రావ్య.

సెలయేరు బంగరు వెలుల వల్లారా,
కలువల కన్నుల కన్నెల్లారా,
తల్లుల కన్నీటి బిడ్డల్లారా

[illegible]

పొయిట్రీ వర్క్‌షాప్



పూర్ణమ్మ - 1

మేలిమి బంగరు మెలతల్లారా !
కలువల కన్నుల కన్నెల్లారా !
తల్లులగన్నా పిల్లల్లారా !
విన్నారమ్మా యీ కథను?

ఆటల పాటల పేటికలారా !
కమ్మని మాటల కొమ్మల్లారా !
అమ్మలగన్నా అమ్మల్లారా !
విన్నారమ్మా మీరీ కథను?

కొండల నడుమను కోనొకటున్నది !
కోనకి నడుమా కొలనొకటుంది !
కొలని గట్టునా కోవెల లోపల
వెలసెను బంగరు దుర్గమ్మ.

పూజారింటను పుట్టెను* చిన్నది
పుత్తడి బొమ్మా పూర్ణమ్మా,
అన్నల తమ్ముల కన్నుగ్గె దుర్గకు
పూజకు పువ్వులు కోసేది.

ఏయే వేళల పూసే పువ్వుల
ఆయా వేళల అందించి
బంగరు దుర్గను భక్తితో కొలిచెను
పుత్తడి బొమ్మా పూర్ణమ్మ.

[illegible]

ఏయే ఋతువుల పండే పళ్లను
ఆయా ఋతువుల అందించి
బంగరు దుర్గను భక్తితో కొలిచెను
పుత్తడి బొమ్మా పూర్ణమ్మ.

పళ్ళను మీరిన తీపుల నడలును
పువ్వుల మీరిన పోడుములున్
అంగము లందున అమరెను పూర్ణకు
సొరులు మించెను నానాటన్.

కాసుకు లోనై తల్లీ తండ్రీ
నెవరూ న్యాయం విడనాడి
పుత్తడి బొమ్మను పూర్ణమ్మను వొక
ముదుసలి మొగుడుకు ముడి వేస్రీ.

ఆమని రాగా దుర్గ కొలనులో
కలకల నవ్వేను తామరలు
ఆమని రాగా దుర్గ వనములో;
కిలకిల పలికెను కీరములు.

•ముద్దు నగవులూ మురిపెంబు మరి
+పెనిమిటే గాంచిన నిమిషమున
బాసెను కన్నియ ముఖ కమలమ్మున
కన్నుల గ్రమ్మెను కన్నీరు.

చీకటి నిండెను కొండల కోనల
మేతకు మెకములు మెసల జనెన్
దుర్గకు మెడలో హారము లమరెను
పూర్ణమ యింటికి రాదాయె.

కన్నుల కాంతులు కలవల చేరెను
మేలిమి జేరెను మేని పసల్!
హంసల జేరెను నడకల బెడగులు
దుర్గను జేరెను పూర్ణమ్మ.

---

* పుట్టిన - అని పారాంతరం

• ముద్దు నవ్వులూ మురిపెములూ మరి - అని రాత ప్రతి.

+. పెనిమిటేఁ చూచిన

తెలుగువారి మనసు తేనెసువలె ఉన్నది.
కోకిలకుహూ తెలుగాన కలం [redacted] ది
తెలుసు నన్ను వెలుగులాం తేలిలుబాదు
వెలసెను బాలసరస్వతి
స్తు।

పూలు తోటలు పచ్చని వృక్షాలి
ప్రకృతి మాధుర్యం ప్రేమ కృష్ణ
ఉత్తు వన్నెల వన్నెలు నవ్వుల
కాంతు ప్రపంచము నిలిచెను.

పూర్ణమ్మ - 2

మేలిమి బంగరు మెలతల్లారా
కలువల కన్నుల కన్నెల్లారా
తల్లుల కన్న పిల్లల్లారా
విన్నారమ్మా యీ కధను

ఆటల పాటల పేటికలారా
కమ్మని మాటల కొమ్మల్లారా
అమ్మలగన్నా అమ్మల్లారా
విన్నారమ్మా మీరీ కధను

కొండల నడుమను కోనొకటున్నది
కోనకి నడుమా కొలనొకటుంది
కొలను గట్టునా కోవెల లోపల
వెలసెను బంగరు దుర్గమ్మ

పూజారింటను పుట్టిన చిన్నది
పుత్తడి బొమ్మా పూర్ణమ్మ
అన్నల తమ్ముల కనుగై దుర్గకు
పూజకు పువ్వులు కోసేది

ఏయే వేళల పూసే పువ్వుల
ఆయా వేళల అందించి
బంగరు దుర్గను భక్తితో కొలిచెను
పుత్తడి బొమ్మ పూర్ణమ్మ.

ఏయే ఋతువుల పండే పళ్లను
ఆయా ఋతువుల అందించి
బంగరు దుర్గను భక్తితొ కొలిచెను
పుత్తడి బొమ్మ పూర్ణమ్మ.

పళ్ళను మీరిన తీపుల నడలును
పువ్వుల మీరిన పోడుములున్

[illegible]

గురజాడ అప్పారావు

అంగము లందున అమరెను పూర్ణకు
　　　　సౌరులు మించెను నానాటన్.

కాసుకు లోనై తల్లి తండ్రీ
నెనరూ న్యాయం విడనాడి
పుత్తడి బొమ్మను పూర్ణమ్మను వొక
　　　　ముదుసలి మొగుడుకు ముడి వేస్రీ.

ఆమని రాగా దుర్గ కొలనులో
కలకల నవ్వెను తామరలు
ఆమని రాగా దుర్గ వనములో;
　　　　కిలకిల పలికెను కీరములు.

ముద్దు నగవులూ మురిపెములూ మరి
పెనిమిటి జూచిన నిమిషమున
బాసెను కన్నియ ముఖ కమలమ్మును
　　　　కన్నుల గ్రమ్మెను కన్నీరు.

ఆటల పాటల తోటి కన్నియలు
మొగుడు తాత అని కేలించ
ఆటల పాటల కలియక పూర్ణమ
దుర్గను చేరి దుక్ఖించె.

గురజాడ అప్పారావు
1862-1915

“పూర్ణమ్మ” ప్రచురణ మొదట ఎప్పుడు జరిగిందో తెలియదు. దానినే “పూర్ణమ్మ” అన్న శీర్షికతో దిద్దుబాట్లు చేశారు.

విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, బ్యాంక్‌స్ట్రీట్, హైదరాబాదు 500 001

[illegible]

[illegible]

C. Ramalinga Reddy

పొయిట్రీ వర్క్‌షాప్



వర్ష

తల్లీ పార్వతి మిమ్ము గొల్చిన సుదాత్తంబైన సౌఖ్యంబులన్
గొల్లాటంబుగ నిత్తువమ్మ; నిపుడే గుంరీభవత్ జ్ఞానినై
యుల్లంబందున గొల్వ కుంటిని గదా యోయమ్మ యున్నాళ్ళ నన్
చల్లంగా గను మింతనుండియు మనస్తాపంబు లే కమ్మరో.

అలరున్ వర్ష సదాగమంబు సురలోకానంద బాష్పావళిం
బలె నీరంబులనొప్ప దేవగణ విస్తారీ భవత్ హాసముం
బల (లె?) శంపాలత ఉల్లసిల్ల నమర (?) వ్రా తోల్లసన్నాట్యమం
జుల మంజీర నినాదముం బలె దగన్ శుంభత్...?

మెఱుగుదీగెల సర............మెఱయు మెయిలు
చీర యొడల్ గప్పగ గురుల్ జీరువార
ఘన నినాదముల్ కంకణ క్వాణములుగ
నలరి యాకాశ లక్ష్మి....ళ్ళా).............

కట్టమంచి రామలింగారెడ్డి
1880 - 1951

పంపింది : డా. ద్వా.నా శాస్త్రి. తెలుగు లెక్చరర్
ఎస్.కె.బి.ఆర్. కాలేజి
అమలాపురం - 533201

శ్రీరామజయతి!

భావసంకీర్తనము. I

కవిరాజహంస
బాలాంత్రపు వేంకటరావు.

28-1-1948-

30.1.1948

— విశ్వాసము — (స్తోత్రము)

[illegible]

పొయిట్రీ వర్క్‌షాప్



భావసంకీర్తనము

— విశ్వావసు — (స్వాగతము)

నీ వసుమూర్తి మాకు నళినీ గృహ కన్యక- ఆడుబిడ్డయౌ
నీ వసుమూర్తి మాకు రజనీకర శేఖరుఁడివ్వ.....
నీ వసుమూర్తి మాకు స్తవనీయ శుభప్రద పాత్రమౌను, వి
శ్వావసు నామ్న వత్సరము స్వాగత మందుము
ప్రేమ జూడుమా

* * *

1

భాషా ప్రకల్పిత బంధురస్కంధంబు,
భావశాఖా శబ్దపల్లవంబు —
ప్రకృతి మనోహర ప్రసవ సంతానంబు
పరమార్థ మాధురీ ఫల భరితము —
కవి పండితామోద కలకలారావంబు,
సరస సల్లాప ప్రసాదితంబు-
నిర్ఝర నినదుపనిష దభిరామంబు,
గ్రహగతి స్వనశుభోంకారసరణి-
గాఁగ విశ్వకవిత్వ వృక్షంబు గూర్చి
ఎన్నికంగన్న ప్రోడ! నిన్నెన్నఁగలనె,
చిత్తమును బట్టి, నిన్ను పాసింపఁబట్టె
పోలికను బట్టె యేమైన బొగడుదు ప్రభు

భావసంకీర్తనము.

(1) 3

భావప్రకటిత బంధుర స్పందనంబు,
భావశబ్దానుబద్ధ పల్లవంబు —
ప్రకృతి పవనాహార ప్రసవ సంతానంబు,
పరమార్థ సాధన పరిపూత చరితము, —
కవి కంఠ భావనా కలహ రావంబు,
సరస సల్లాప ప్రసాదితంబు —
నిర్ఝర నినద సునిష్పద భావంబు,
ప్రణాగత నిస్వనము భ్రమర ఝంకార సరణి —
గానగవి సృష్టి విత్పత్తి వృత్తంబు గూర్చి
ఎన్నికం గన్న ప్రౌఢ! నిన్నెన్నఁ గలనె?
చిత్తమును బట్టి, నిన్ను పోషింపఁ బట్టి,
పాత్రనను బట్టి యమైనఁ బాగడుదు ప్రభు

omit 2

నే నాడు పాటలు నిగమంపుఁ దోఁటలో
శాకభాషణములు గాఁ బూచె కాదె? —
నేఁ బాడు పాటలు నిర్మల శ్రుతి వీధి
సామగానములు గాఁ [illegible]?
నే పాడుయు పాటలు నీ చిత్రసృష్టిలో
ప్రబంధ సూత్రములు గాఁ [illegible]! —
నేఁ జేయు కైతలు నిఖిల భారతములో
ఆత్మ భారతము గాన [illegible]? —
ఆలాపచేఁ గాక — ఆశ్చచే నడుగుచుంటి,
చలముచేఁ గాక — చనవుచేఁ బలుకుచుంటి,
చేవచేఁ గాక — చెలిమిచేఁ జెప్పుచుంటి,
వెలుదల [illegible] సైరించి — [illegible]
మొదలఁ బరికించి, పెదవ నవ్వుదుగదా! ప్రభు —)
మదల

[illegible] వేంకటశాస్త్రి

2

నేనాడు మాటలు నిగమంపుఁదోటలో
శుక్రభాషణములుగాఁ జూచికొందె?-
నేఁ బాడు పాటలు నిర్మల శ్రుతి వీధి
సామగానములుగాఁ సంతరింతె
నే వ్రాయు వ్రాతలు నీ చిత్రసృష్టిలో
బ్రహ్మ సూత్రములుగాఁ బలికి కొందె

నే జేయు కైతలు నిఖిల భారతములో
ఆత్మ భారతముగా ననువదింతె?
అలవుచేఁ గాక - ఆశచే నడుగుచుంటి,
చలముచేఁ గాక - చనవుచేఁ బలుకుచుంటి
చేవచేఁ గాక - చెలిమిచేఁ జెప్పుచుంటి
మొదలఁ బలికించి, తుదలనవ్వేదు గద! ప్రభు --

బాలాంత్రపు వేంకటరావు
1881-1972

C/o డా. బాలాంత్రపు నళినీకాంతరావు.
17, బండాల వేణుగోపాల్ స్ట్రీట్, మద్రాసు 600 005.

క. [illegible]
[illegible]
[illegible]
[illegible]


క [illegible]
[illegible]
[illegible]
[illegible]

క. [illegible]
[illegible]
72 [illegible]
[illegible]

గీ. [illegible]
79 [illegible]
[illegible]
[illegible]

[illegible]
10. 9. 49

పొయిట్రీ వర్క్‌షాప్



గూఢ మిథునము

క. పరకాంతవంక జూడ్కి
బరపుట పాపంబటన్న ప్రాజ్ఞులపలుకే
నెఱుగుదును గానఁ బాపము
పొరయని చిత్తమున నొక్క బోటింగంటిన్

క. వ్యాకరణ సూత్రములవలె
నాకే కాదామె కాంతునకును గ్రమముగా
నొకంత చేష్టంతి నూ
త్నోక్త్యతు లధికార్థకంబు లగుచుఁగనఁ బడెన్||

చెలువ చేతలె మఱిమఱి చెప్పచున్న
గధ నిలిచి పోవునని భీతిగలదు నాకు
కాంతగతులెవ్వరికి వారె కధకులికని
వేరొకరూహించుకొన నేర్తునని తలతు.

ఊరెరుంగ దూరి వారి భాష యెఱుంగ
దిరుగు పొరుగెఱుంగ దెప్పుడైన
నిల్లు దాటి యెఱుఁగ దిట్టు ప్రాయపుటేంతి
యబల యొంటి నెచట కరుగుననుచు

ఓలేటి పార్వతీశం
1882-1955

C/o ఓ. పార్వతీశం. దూరదర్శన్ కేంద్రం,
రామాంతపూర్, హైద్రాబాద్.

[illegible]



సాయపనేని వారి చరిత్రము

శ్రీరామా మణిధామా వితరణసీమా శివరామా

సాయపనేనీ వంశచరిత్రము సాంగోపాంగముగా
పండిత పామర కర్ణరసాయనమై యొప్పుచునుండన్
పూర్వ శిలాశాసనపంక్తిని నతిపూర్వచరిత్రములన్
పరిశోధించి వచించెద సత్కవులవునని తలయూపన్
దేశికవిత్వము కొఱగాదనుచున్ చెప్పెడి యా నవ్యకవుల్
ప్రత్నకవిత్వ మభావయుతంబని చెప్పెడి భావకవుల్
దిమ్మరపోవగ బమ్మెరపడగా దేశికవిత్వములో
తెలుగుంగబ్బపు దియ్యందనమున్ కమ్మందనమెల్లన్
తెలిసీ తెలియనివారికి గూడా తెలిపెద తెల్లముగా
వినుడీ పెద్దలు సాయపనేనీ వంశచరిత్రంబున్
గోదావరినది మొదలుగ, గూడూరనుపట్నముదాకా

త్రిపురనేని రామస్వామి చౌదరి
1886-1943

C/o అట్లూరి చౌదరాణి. రాణి బుక్ సెంటర్
టి నగర్, మద్రాసు *600 017.*

శ్రీ

రాసపంచాధ్యాయి

(త్రిపుట)

[illegible] 12

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

13 [illegible]

చెప్పితి నీకిది, [illegible]

[illegible]

[illegible]

[illegible]

14

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

పొయిట్రీ వర్క్‌షాప్



రాస పంచాధ్యాయి

అప్రమేయు, మవ్యయు, మగుణము, త్రిగు
ణాధికమగు పరమాత్మ అవతరిం
చెను నరులకు నిశ్శ్రేయసము ప్రసా
దించుటకయి పృథ్వీతలమందున.

....

పతిసుత బంధు సపర్యలు స్త్రీల స్వ
ధర్మములని బోధలు చేసితి మా
కగునుగాక, నీ వఖిల శరీరుల
కంతరాత్మవును అప్పుడవునుగద!

....

గృహకృత్యముల సుఖించుచున్న మా
మనసు లపహరించెను నీ రూపము,
ఇంటిపనుల బడి యెడమెఱుగని మా
కరము లెగయు నీ కౌగిలింతలకు.

....

ధర్మములని బోధలు చెప్పితి, ఇం
తగును గాక. 32

పతిసుత బంధు సపర్యల స్త్రీల స్వధర్మ విధు
లు సేవలవని మామేష ధరించితి,
నగును గాక! నీ వల్ల శరీరుల
తండ్రి తాత్పర్యము నవ్వుందవు గద.

పతిసుత బంధు సపర్య, స్వధర్మ విధు
సేవలు వంటివి, వదిసర్వము నీయం
దర్పిత మగుగా, తెలిసి శరీరుల
తాత్పర్యము నా స్వతంత్రవగు దివ్యప్రభూ!

రామకృష్ణ ప్రసాద్

త్రిభువన సుందర సుభగములగు నీ
రూపురేఖలు మరుల్ కొలువ, గగురు
పాటి, మురిసి, పరవశములై సుఖిం
చును గోవులు, పక్షులు, వృక్షములును.

అమరుల రక్షణకయి విష్ణువు వలె,
గొల్లల యిక్కట్లెల్ల తీర్ప, ఉద
యించి తీ విలను కృష్ణా! నీ కర
ముంచు ముదుకు మా యురముల శిరముల.

రాయప్రోలు సుబ్బారావు
1892 - 1984

C/o రాయప్రోలు శ్రీనివాస మార్తాండ్.

6-4-481/2, కృష్ణనగర్, ముషీరా బాదు, హైదరాబాదు *500 380.*

దేశభాష.

స్వస్థాన వేష భాషాభిమతా స్సంతో రసప్రలుబ్ధధియో
బహు మన్యంతే వైదేశిక కావ్యాని చాన్య దపవాదః"

నన్నయ భట్టు

గీ. తనదు బాస నన్న తల్లి యని యనిరి
సత్య మన్యభాష సవతి తల్లి.
చాల నేర్పుగాత సవతి తల్లి యని యాలు-
మున సుతుండు చూడ మూగవాడె?
తనదు దేశమందు దాగు [illegible] [illegible]
అన్య దేశ [illegible] [illegible].

ఉ.

పన్నులు కట్టుచుండు జనపాలురు త్రుళ్ళిన వారిపై [illegible]
తిన్నగ విద్ది తమ్ముతుల దివ్యలచందము పెంచి వారిన
త్యున్నత విద్యలందులను శుద్ధమునందును బాలనావిధిని
మిన్నల జేసి మీదట [illegible] బంపు నత్యు.

రాధృతిక్. ౧.

పొయిట్రీ వర్క్‌షాప్



దేశభాష

"స్వస్థాన వేషభాషాభిమతాస్సంతో రస ప్రలుబ్ధ ధియః
లోకే బహూమన్యంతే వైకృత కావ్యాని చాన్య దపహాయ"

నన్నయభట్టు

ఆ. తనదు బాస కన్నతల్లి యెవ్వానికి
సత్య మన్యభాష సవతితల్లి
తనదు ధర్మమందు దాను మ్రగ్గుట లగ్గు
అన్య ధర్మమది భయావహంబు.

ఉ. పన్నులు కట్టుచుండు జనపాలురు త్రెళ్ళిన వారిపెన్ జమీల్
తిన్నగ దిద్ది తత్సుతుల దివ్యుల చందము పెంచి వారిన
త్యున్నత విద్యలందులను యుద్ధమునందును బాలనా విధిన్
మిన్నలఁజేసి మీఁదట జమీలకుఁబంపు నకబ్బరాదృతిన్.

గీ. దుర్వ్యయం బొనరించి యాస్తులను బరుల
కరణమిడినట్టి వారికి భరణమిచ్చి
ఋణము తీర్చి జమీల వారికి నొసంగు
నల యకబ్బరు సాటియే యధిపులెందు.

గీ. కాలమునకును ముదిమి బోకార్చి మఱల
జవ్వనం బొడఁగూర్చు వసంత ఋతువు
నందు సామంత నృపులతో నక్బరవని
కాంతుడెంతయుఁ బేరోలగంబు తీర్చె.

దేశభాష

71 దుర్ముఖి నామ సంవత్సరం

గీ. దూరబద్ధిగ బుద్ధిచేత పాస్తులను బరుల
కరణి మడిసట్టి వారికి భరణి మిచ్చి
ఋణము తీర్చి భూముల వారికి నొసంగు
నల యుత్తర సాక్షి యధిపు డెందు? — 2

గీ. కాలమునకును ముదిమిం బోవార్చి మలల
శాస్త్రము లందు సంవత్సరాది
నయమందు సామంత నృపులతో నమ్మగనని
పొందును డెందమలర దేశోలగంబు తీర్చి.

సీ. [illegible]కర దిగ్గజముల ధూళ దాగు బిబిలు
గాన్క లిప్పుడు వారిఁ గలయఁ గాంచి
మైత్రి లమి కాన్కగా మనఁ జేయు రాజపు
త్రుల నెదురేగి కౌఁగిళుల నింపి
పరదేశముల నుండి వచ్చు వర్తకులం గ
ర్తములకు సింహాసనం బొసగి
పెంచిపి నాకుండఁ బెరిఁగి పొవ్వుచు నున్న
కావ్యకర్తలకు నీ కౌను గట్టి

గీ. పలు దివాలాల దీసిన వారి వారి
యాస్తి ఋణములకుం బాపి యుద్ధరించి
తండ్రి పోయిన సుతులఁ బెద్దలగు వారి
నెల్లరను జేరి పిల్లగా నిల్పు లనియె

[illegible] శాస్త్రి

సీ. తొలకరి మెఱుగులఁ దులతూఁగు బీబీల
గాన్కలిచ్చెదు వారిఁగలయఁ గాంచి
మైత్రియే కాన్కగా మనఁ జేయు రాజపు
త్రుల కెదురేఁగి కౌఁగిళుల నింపి
పరదేశములనుండి వచ్చు వర్తకుల ర
త్నములకు సింహాసనంబు జూపి
పెండిలి కాకుండఁబెరిగి పోవుచు నున్న
కావ్య కన్యలకు నిక్కానుగట్టి

గీ. పలు దివాలాలు దీసిన వారి వారి
యాస్తి ఋణములకుం బాపి యప్పగించి
తండ్రి పోయిన సుతులఁ బెద్దలగు వారి
నెల్లరను జేరి మెల్లగా నిట్టులనియె.

వేలూరి శివరామశాస్త్రి
1892 - 1967

పంపింది : డా. మహతి శంకర్
అద్దంకివారి వీధి,
రామకృష్ణాపురం, విజయవాడ - 3.

TUESDAY, 11th AUGUST 1925. 223

క్రోధన సం॥ శ్రావణ బహుళ ౭ మంగళవారము

குரோதன ஞு ஆடி௴ உ௭ செவ்வாய்க்கிழமை

ಕ್ರೋಧನ ಸಂ|| ಶ್ರಾವಣ ಬಹುಳ ೭ ಮಂಗಳವಾರವು

शके १८४७ श्रावण कृष्ण ७ मंगळवार

൧൧൦൦ കടകമാസം ൨൭ ചൊവ്വാഴ്ച

[illegible]

[illegible]

[illegible]

[illegible]

పొయిట్రీ వర్క్‌షాప్



నివేదన

పామరుడనమ్మ ఆపైన పాపినమ్మ
అంతకుమమించి నీదయ యుండునట్టి
హీన దౌర్భాగ్యుడను నన్ను యేడిపించి
తేమి లాభమునీకు వచింపవమ్మ.

కోరి వంచించుట యొక సుగుణము గాదు
నీ యెడల నెట్టికొఅగాని నీచునైన
పారద్రోసిన నిన్నింక బ్రతిమలాడి
యేడ్వగా బోను ప్రీతి భావింపుమనుచు.

తుచ్ఛుడను దుఃఖ జలధిలో త్రుంపవమ్మ
తగిన శిక్షణ మనుచు నోతన్వికాని
హేళనము చేసి నిరసించు టేటి తగవు
పాడి గాదమ్మ నీకు సౌభాగ్య శాంతి.

పిప్పి సేయ నీ బొటగవ వ్రేలిక్రింద
ఊరకే యేడ్చునను పెద్దయొట్టు పెట్టు
చంపి చంపని యట్టు యీ తెంపులేల
కొంప మునుగదు నేనొకడు గూలె నేని.

గరిమెళ్ళ సత్యనారాయణ
1893-1952


C/o శ్రీ వై.వి. కృష్ణారావు. *35*, శివపురినగర్, కాప్ర ,

ECIL పోస్టు, హైదరాబాదు *500 792*.

శ్రీజీవ సత్య సజ్జనగు పింగళికాంయుని
కావ్యశిల్పని! జ్ఞానధురీణ బుద్ధిగరిమంబున
కీర్తిగొ సాంత్వము విస్మరింతున్!
వాణికి వాణియైన గురువర్యుడు చెళ్ళపిళ్ళ
వేంకటేశుడన్! ప్రాణము ప్రాణమైనగుణ
రమ్యుడు కాటూరి వేంకటేశుడన్॥

వాల్తేరు.R.S.
18.12.50.

పింగళి లక్ష్మీకాంతం



అవినాభావం

ప్రీణేత సద్రసజ్ఞుడగు పింగళి కాంతుని కావ్యశిల్ప ని
ర్మాణ ధురీణ బుద్ధి గరిమంబున కిర్వ్యారె సాక్షు లిమ్మహిన్
వాణికి వాణియైన గురువర్యుడు చెళ్పిళ వెంకటేశుడున్
ప్రాణము ప్రాణమైన గుణరమ్యుడు కాటూరి వెంకటేశుడున్.

పింగళి లక్ష్మీకాంతం
1894 - 1972

C/o పి. సుందరరావు. *8-3-970*, శ్రీనగర్ కాలనీ,
హైదరాబాదు *500 873*.

ఆశీ శార్దూలిక

ఉదరార్థంబయి ఋష్యమూమి వేదమువ్యున్
మాతృదిసంప్రుటు
విష్ణ్వేద తయంబయునేమదివిస్తరింపనిప్రవాహా
శ్రీప్రసిద్ధాంత్రుల్
పదివేవేండ్లు శీల బాంధయంబు లిడి
కాపాడుం గృహాం వృత్తుగలల్
వచ్చిదులలస్వాంత మహాం త్రిదేవత,
ప్రహార్షి భూతపితసద్గమై

ధింబర మత రింఖ్ః పారి ధిదష్టి తియుక్
గబ జింబి తెల్ల వే
మంబుల సవయు బ్బ్విరాబ, మరిష్ట్స్వనుద్దేవ
మునేండు తెల్ల బె
వెరంబు రుల దీక్ష నెన్నగసి త్రిరయువొన్నెడుకేదు
తెల్లు రా
ప్రేంబను తల్లి వేట అయురసంబున బూంటె
ప్రస్ఫుల్లభాను వై

హాలము శారీన వర్ష తాంన్యంము గురిసెడు
భత్తిని నేలతను నేటి కొర్కు సరిపి,
పరదాన్స్నకున నేంటు వడి యున్న నెమ్మని
అరుదును నెంబు ధనేటు గడిగిడై చి
కి అశాలు సుకేలలము లోగ కొలిచి చేరవయు లాడు
ద్వైషపలి బాధంబు వదలి వయిచి
తెల్లలారాలునకు పిల్లి ప్రతేరల నకురు
పిరికికెండల లాగనిత అకునింపి

పొయిట్రీ వర్క్‌షాప్



ఆశీర్మాలిక

ఉదరార్థంబయి, జన్మభూమి కెడమయ్యున్
మాతృదేశంపుట
భ్యుదయంబయిన్ మది విస్మరింపని ప్రవాసో
ర్వీ ప్రసిద్ధాంధ్రులన్,
పదివేలేండ్లు శుభోదయంబులిడి
కాపాడుం గృపా దృక్కులన్
మృదుల స్వాంత, మదాంధ్ర దేవత,
ప్రహర్షీభూత చేతస్కయై.

అంబరముత్తరించి హరిదష్టకమున్
గబళించి, తెల్గు తే
జంబు సముజ్జ్వలించె, మరిషన్మను ద్వీప
మునందు తెల్గు లె
క్కం బుడువీధి కెన్నెగసె, క్రీడయొనర్చెడు నేడు
తెల్గురా
ష్ట్రంబను తల్లినేల యరుసంబున బొంగె
ప్రఫుల్లదాస్యయై.

హలము సోకిన నమృతాన్నంబు గురిసెడు
తల్లి నేలకు నేటి కోళ్ళు సలిపి,
పరదాస్యమున నంటువడియున్న నెమ్మేని
యదుసు నంబుధి నీట గడిగివైచి
కలమును కులముతో గొలిచి బేరములాడు
వైషమ్య భావంబు వదలి వయిచి

అన్యోన్య మతార్థుల పూత తత్త్వ ప్రవేశము
రెంటి కెలయించిన స్వేచ్ఛా సంస్కార జీవితాంత
సంఘముల న్యాయ మంచు సమస్త సుఖము
అనుభవింపుడు భూరిష సాంధ్రులార!

ఆ వహించిన ఆంధ్ర రాష్ట్ర రమణీయ స్వాతి
నక్షించి, యట
లత్తి వేముల సల్ప స్వరాజ్య దశాంధ్రుల పవి
త్ర ంబైన యజ్ఞంబులో

నేవేతారింబు సమస్త దేవతల దివ్యాశీస్సుల
సాంద్రా శీతిన్
సవరించు ప్రవృత్తి కమ్మత్స పత్ర ప్రులిష్టన్
~~[illegible]~~

—

పెక్కేమలలో రాష్ట్రం
తరములగల సోదరాంధ్రులలో నిత్య ప్రాంతః
కరణారుణ రాష్ట్ర దేవత
పరిపూర్ణ కటాక్షముంచి పరిపాలింపన్

తెలగన్నా! యిటు వీరాను ఇరా తెలుగును
లోకత్రయము వారా నిష్కళు లే
కలవాం శీర్షికి శుంజరుల్, కలప్రమేరా
కోగింటి సైన్యాస్య సహితుల్
నెలకొల్ప ధారామయులయిన సన్నిహితులన్
నిత్యంబు జాత్రాంబు జం
బులు శ్రీ భూరిషదాంధ్రులార!
ప్రముఖంబున్ వీరాను, వీరాణేలకున్

తెల్లతోలునకు భీతిల్లి ప్రక్కల నక్కి
పిరికి కండలలోన కఱకు నింపి
త్యాగమూర్తుల పూత రక్త స్రవంతు
లింకి మొలిచిన స్వేచ్ఛా మహీజమహిత
మంజులచ్ఛాయ లందు సమస్త సుఖము
లనుభవింపుడు మారిషసాంధ్రులార!

అవతారించిన ఆంధ్ర రాష్ట్ర రమణీయ జ్యోతి
నర్చించి, యు
త్సవముల్ సల్పు సహోదరాంధ్రుల పవి
త్రంబైన యజ్ఞంబులో
నవతారించు సమస్త దేవతల దివ్యాశీస్సు
లాంధ్రాళికిన్
సవరించున్ ప్రభలై కమత్యపు ప్రతిష్ఠన్
వాంఛితార్థంబులన్.
పెరసీమలలో రాష్ట్రాం
తరముల గల సోదరాంధ్ర తతిని కృపాంతః
కరణయగు రాష్ట్ర దేవత
పరిపూర్ణ కటాక్షముంచి పరిపాలించున్.

కలవన్నా! యిట మీకు మా తెలుగు
లోక ప్రేమ వారాన్నిధుల్
కలవాశీర్మణి మంజరుల్, కలవు మా
కౌగింటె సౌఖ్యోన్నతుల్
నెలవుల్ దూరములయిన సన్నిహితముల్
నిత్యంబు చిత్తాంబుజం
బులు శ్రీ మారిషసాంధ్రులార!
ప్రశుభంబుల్ మీకు, మీ నేలకున్.

జాషువ
1895-1971

C/o హేమలతా లవణం. నాస్తిక కేంద్రం, పటమట, విజయవాడ.

నా ప్రవృత్తి

[illegible]


[illegible]

[illegible]

[illegible]

[illegible]

పొయిట్రీ వర్క్‌షాప్



నా ప్రవృత్తి

ఒక మనోహరమైన యూహ హఠాత్తుగా
చింతనొందు మనస్సు చివర తగిలి
ఒక మంచుబిందువోలిక చల్లనై నభా
వం బంతరాత్మ లోపలను దోచి
కనిపించుచున్న వస్తు నికాయమున నొక్క
సుందరాకృతి మనస్సునను జొచ్చి
ఒక్కొక్కమాట యెందో వినంబడి గూఢ
మొక యర్థమది యెంతయో ధ్వనించి

కూరుచీకటి వోలె నెడారివోలె
నైన నా జీవితంబున యందునొక్క
మెఱుపు మెఱిపించి కొన్ని నిమేషములుగ
నమృత ఖండంబు చేయు నాయాత్మసీమ.

కడమ నా జీవితంపు చీకటులఁ ద్రోవ
నా మెఱుగు వెల్గు పొరలు తారాడి యెప్ప
డపుడె ధర రాలిపడుచున్న ప్రాణ కుసుమ
ములకు నులివచ్చిగల తోడిమలను గూర్చు.

~~[illegible]~~
[illegible]

[illegible]

[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
~~[illegible]~~ [illegible]
[illegible]

[illegible]
[illegible]
[illegible]
[illegible]

[illegible]

కళాశాల

గుత్తులు గుత్తులై ప్రిదిలుకొన్నవి మొత్తము కాదు నల్దెసల్
హత్తినవీ బయళ్ళనవురా! యివి పల్కులచాన కొప్పులో
నొత్తిన పూవుతావులగునో నలుమూలల నొల్కుపోతగా
వత్తురు "ముక్కుకోళ్లు" సెలవారిన మాత్న కళార్థిబంభరుల్.

అల కెంకవీంద్ర పంచాననుల్ గర్జించి చన ప్రతిధ్వని నిల్పుకొనిన
చోటు
ఒగి బ్రహ్మలింగ వాగుదితముల్ శాంతి పౌష్టికము లావృత్తిఁ
బరించుచోటు
అటు సనాతన ధర్మమవియుచో బీటు దగ్గరలాగి యదికిన
గట్టిచోటు
ఆనాడు వేడుగా నాద మార్గమ్ము రేఖా మాత్ర మెడసేయఁ
గానిచోటు

అది పురాద్వైత మార్గ రహస్యవేత్త
లధిగత న్యాయ విద్యులునైన వారి
పాలనము, సనాతన ధర్మలోలజనము
లాలనము పంటకొదుగు ఫలంబు చోటు.

విశ్వనాథ సత్యనారాయణ
1895 - 1976

C/o శ్రీ విశ్వనాథ పావనిశాస్త్రి, *31-3-7*, విశ్వనాథపురం, మారుతీనగర్,
విజయవాడ *520 004*.

పొయిట్రీ వర్క్‌షాప్



జ్వాలలు

ఎగరనివ్వండీ జ్వాలల్
ఎగరనివ్వండీ
ధళుకు ధళుకని ఎరుపు పసుపులు
తీగలై, పువ్వుల్లు రేకులు
నింగిపైకే దుముకుతున్నవి
ఎగరనివ్వండీ! జ్వాలల్
ఎగరనివ్వండీ!

పాములూ, పాముల్ల నాల్కలు
ఫణములూ, పాదాలు మచ్చలు
మెలికలా రేఖల్ల పరువుల
జరుగుతున్నాయ్ ఆవలిస్తూ
ఆవరిస్తూ
ఎగరనివ్వండీ! జ్వాలల్
ఎగరనివ్వండీ!

తుప్పు పట్టీ కిలంపట్టీ
రోతలొచ్చే పాతపలుకులు
పాతదారులు, పాత పాటలు,
పాత సరుకులు, పాతభావాల్
పాతర్లు వేసిన పాతవన్నీ
మింగుతూ కమ్ముకుని వస్తాయ్!
ఎగరనివ్వండీ! జ్వాలల్
ఎగరనివ్వండీ!

[illegible]

రంగురంగుల తారచువ్వలు,
మతాబాలై, చిచ్చుబుడ్లయి,
సేరు తూటాల్ లంకపురియై,
అవుటులై మెరుముల్లు కణములు
గ్రహాలన్నీ శూన్యదిక్కుల
నీడలిస్తూ తిరుగుతుండగ

వెలుగుతూ చుక్కల్ల ప్రాకుతు
వెలగనివ్వండీ! జ్వాలల్
వెలగనివ్వండీ!

మెరిసిపోతూ దృఢం అవుతూ
ఫోనిక్సు పక్షులై కొత్తదౌతూ
కొత్త భావాల్ కొత్త రుచులూ
కొత్త జీవం పోసుకుంటూ
పాత సత్యం బయట పడతది!
కొత్త లోకం పుట్టే వస్తది!

వెలగనివ్వండోయ్! జ్వాలల్
యెగర నివ్వండోయ్!

అడవి బాపిరాజు
1895-1952

టి. రాధా వసంత. C/o టి. శేషగిరిరావు.
H/o భోగవిల్లి సూర్యనారాయణగారు, రాగూర్ వీధి, రామచంద్రరావు పేట,
తాడేపల్లి గూడెం, పశ్చిమ గోదావరి జిల్లా *534 102.*

ఈస్మశాన భూమిఖండము.

ఈ స్మశాన భూమిఖండ మొకానొక నాటి వేల
కాలము నన్నెన్నో. కాళ్ళ క్షాళించిన బూరి ప్రోవు
జీవన బాధా పీడలు వీడిన విశ్రామ కాల
నిరవధి విశ్రాంత కారణ నిర్వాణమ్మునకు దారి.,
ఈ వసంత వేళనే! కెమ్మో బాష్పుల మంటలు
కెంపి కెంపి మొద మొదలా మేలుకొల్పి కెలకవములు
వర్ణకాంటి పండించిన కెన్నో పూవుల పంటలు,
బంధించిన దల్లినవారో సురభిళ మధుకాననములు.
అవ్వని పెంజీకటి లో నవశాద్వము లెల్ల చిల్ని
నటిక నేలపై శ్యామల కోమల కాంకవము పచ్చ
నస్గు రైన ప్రాణులు నరుల వావేషములను దాల్చి
వరినవృ నిశ్చితమో! పృథ్వ్యారాధనానికి.
ఏ యకాంతి నర్తకి యూసింగారము లారించెనో?
ఏ ప్రశాంత శోకతప్త యామిని పులకించెనో ?

ఏత్రోవల పయనించెదవు

ఏత్రోవల పయనించెరవే నిశ్చల శయ్యలపై
పయనించెద ! ఏ మెల బాటల లో పృథ్వియావాసము?
ఏ కేరాళ పస్సగి సమూహము వినిర్వాసము ?

హెయిత్రీ వర్క్‌షాప్



ఈ శ్మశాన భూమి ఖండము

ఈ శ్మశాన భూమి ఖండమీ కాలిన నీలి నేల
కాలము కన్నీళ్ళు కార్చి క్షాళించిన బూది ప్రోవు
జీవన బాధావీధులు చేరిన విశ్రామశాల
నీరవ నిబిడాంధకార నిర్వాణమ్మునకు తావు.

ఈ వసంత వేళనేడిదేమో చివురుల మంటలు
రేపి రేపి యెద యెదలో మేలుకొల్పి కలరవములు
వల్లకాటి పండించిన వెన్నో పూవుల పంటలు,
చిందించిన దల్లవివో సురభిళ మధురాసవములు.

అవ్వాలి పెంజీకటిలో నవరోధము లెల్ల చీల్చి
కటిక నేలపై శ్యామల కోమల రాంకవము మడిచి
దగ్ధులైన ప్రాణులు తరులతా వేషములను దాల్చి
తరలి వచ్చి నిల్చిరేమొ! మృత్యు రాజధాని విడిచి.
ఏ యశాంతి నర్తకి యీ సింగారము లొలికించెనొ?
ఏ పురాణ శోకరేఖ లీ యామని పులకించెనొ?

* * *

ఏ త్రోవల పయనించెదవు

ఏ త్రోవల పయనించెదవే నిశీధ శయ్యలపై
శయనించెద? వే యెల దోటలలో నీ యావాసము?
ఏ కరాళ పన్నగీ సమూహము నీ నా వాసము?

తడు కొమ్మలంటుకున్నప్పై మూగ వెలుగుటు యుయ్యాలపై
చంచలించు ఈరూపము, పరిమళము లంతరంగించు
నీ విలోల మందహాస సౌదామిని మొక్క సారి
నా యంతస్స్వప్నములందు వెల్లువపై వరద వారి
ఏ జన్మాంతర సౌహార్ద మో నాలో మేళవించు.
మరి నేనొక వేళ ముక్తకేశనై రికామి గాల
వేళైనే నికలరెగ విక్రమించి విలపించునప్పు
విషమ వేష ధారిణినై జ్వాలా మాలికలు త్రైల
భూమ భూమాంత రాళ వస్తువులు కొంతరింప విహరించునప్పు
నా జీవన పాపాలము పెల్లు వెల్లి విరిసెనేమొ ?
నా నేత్రపు జలదమాల జడివానలు కురిసెనేమొ ?

వచ్చే దారి తెలిస్తే పైరు
పంచే దారి తెలిస్తే పంట
తీసే పైన తృష్ణ తీర
దానికేల తగుల వంటు ?

ఏమున్నా నేనెంత కన్న
కొరట వి ఒప్పి మొకుగవ
అందువల్ల కాంతాలపుడు
అల్పసంఖ్యాపై మకుటవ

అబ్బూరి రామకృష్ణారావు

తరుశాఖాలంబితమై తూగు వెలుగు టుయ్యలపై
వంచలించు నీ రూపము, పరిమళములు కదంబించు
నీ విలోల మందహాస సౌదామని యొక్కసారి
నా యంతస్సీమలందు వెల్లువయై వరదవారి
ఏ జన్మాంతర సౌహృదమో నాలో మేళవించు.

మఱి వేఱొకవేళ ముక్తకేశివై దిశావిశాల

వీధీ వేదికల దరగ విక్రమించి విలపింతువు
విషమ వేషధారిణివై జ్వాలా మాలికలు వ్రేల
భూ నభోంతరాళమ్ములు కొందలింప విహరింతువు
నా జీవన పాతాళము పెల్లు వెల్లి విరిసెనేమొ?
నాకధునీ జలదమాల జడివానలు కురిసెనేమొ?

*   *   *

వచ్చేదాక మెత్తపైరు
పండేదాక మెత్తపంట

దీనిపైని శ్రద్ధ లేక
దానికేల కడుపు మంట?

ఏమన్నా నేటి కన్న
రేపటి విలువే యెక్కువ

అందువల్ల కానోపును
అల్పసంఖ్యపై మక్కువ

అబ్బూరి రామకృష్ణారావు
1896-1978

C/o అబ్బూరి వరద రాజేశ్వరరావు. బి4, యఫ్4,
బాగ్‌లింగంపల్లి బ్లాక్స్, హైదరాబాదు 500 044.

[illegible]

రెండు దేశాల మధ్య కృతజ్ఞత మానవత్వమే
రేపు వాడికీ శ్రద్ధ వస్తుంది!

కుర్రాడికి అర్ధరూపాయి ఇవ్వడం
ఆస్తంతా రాసిచ్చినంత బరువుగా ఉంటుంది -
ఊరి రోడ్లన్నీ తన చక్రాలకి బానిసలన్న అహంభావంతో
ఒక కారు వచ్చి గర్జించి ఆగుతుంది
మిగిలిన వాళ్ళ మాటలు మాత్రమే బూతులు
కారుకూతలాయన చేతులు కూడా బూతులే!

దిక్కు చచ్చి తెల్లబోయిన వాడి మొహానికి ఎర్రబడడం తెలియదు
బీటలు పడ్డ వాడి గుండెల్లోంచి ఆవిరి చిమ్మడం తెలియదు
కళ్ళ వెనక సుళ్ళు తిరిగే సముద్రంలో
బడబాగ్ని ఉంటుందని తెలియదు
చిమ్మచీకట్లో దారి చూపించే స్కూటర్ దీపాలు వాడికళ్ళే!
హీరోహోండా రేకులూ తీగలన్నీ వాడి ఎముకలూ నరాలే!
కారు ముందుకు నడిచేది వాడి ఊపిరితోనే!
వాళ్ళకి కృతజ్ఞుడుగా ఉండాలని
అమ్మానాన్నా చెప్పారుగాని
వాళ్ళు తనవాళ్ళందరికీ కృతఘ్నులని
వాడి కెవరూ చెప్పలేదు
ఇంతలో వాహనాన్ని తుడవనిచ్చిన ఒక మనిషి
వాడి చేతుల్లో రూపాయి పెడతాడు
వాడి కళ్ళు నక్షత్రాలై మెరుస్తె
వాడి చేతిలో మరకల గుడ్డ పాలపుంత అవుతుంది
వాడు మనిషంతా కృతజ్ఞుడౌవుతాడు
ఇద్దరు సమానులమధ్య కృతజ్ఞత మానవత్వమనీ
రెండు వర్గాలమధ్య కృతజ్ఞత బానిసత్వమనీ
రేపు వాడికి అర్థమౌతుంది!

అద్దేపల్లి రామమోహన రావు
1936

శివాలయం వీధి, జగన్నాథపురం, కాకినాడ 533 002.


స్వేచ్ఛకోసం జండావిలవిలా కొట్టుకుంటూంది

సాకీ . నిజాయితీనే
జండాలా మారుతు గట్టు కట్టి
కట్టిన తాళ్లను తెగలాగినప్పుడు తాళలేక
కన్నీటి పుష్పాలా కష్టాలను రాలుస్తూ
జండా విలవిలా కొట్టుకుంటూంది

జనగణావళిలో కుమ్మరించిన దుమ్మును
సూడాకు ఓర్చింది పదిలంగాని కర్కశంగా
గాంధీగారు చూడకుండా
ఆయన కంట్లో కుంకుమ కారం కొడుతున్నందుకు
~~ఆయన ముఖానికి మసిపూసినందుకు~~ — ॥ జండా ॥

పచ్చదనమంతా సమాధులపై పైసల్లో పూస్తున్నందుకూ —
~~[illegible] పరిమళం అంటుకున్నందుకూ~~ —
~~స్వాతంత్ర్యం తెల్లగా పారిన రక్తనదమంతా~~
అడుగు అడుగు కంటిలో ~~[illegible] ఉన్నందుకూ~~ ఎరుపు నిప్పుల అరుపులు వేస్తున్నందుకూ —
~~తెల్లవారగానే వ్యాపించే వెలుగుల తెల్లదనం చేకంటూ~~ చూస్తున్నందుకూ
మధ్యతరగతి మనస్సు తెల్లబోయి వెలుగలేక వెలవెలబోతున్నందుకూ — జండా
~~[illegible] చూస్తున్నందుకూ~~ —— జండా ॥

పొయిట్రీ వర్క్‌షాప్



"జండా విలవిలా కొట్టుకుంటోంది"

నీతినీ, నిజాయితీనీ, జండాలో మూటగట్టి, ఉరిబెట్టు
ఉరిబెట్టిన తాళ్ళను తెగలాగినప్పుడు, తాళలేక
కన్నీటి పుష్పబాష్పాలను రాలుస్తూ
జండా విలవిలా కొట్టుకుంటోంది.

జనగణములలో కుమ్మరించిన దుమ్మును
జండా కర్రకు ఒరిగించిన గాంధీ చూడకుండా
ఆయన కంట్లో కుంకుమ కారం కొడుతున్నందుకు - ||జండా ||

పచ్చదనమంతా పై వర్గాలలోనే పూస్తున్నందుకూ-
అడుగు బడుగు కంటిలో
ఎరుపు నిప్పుల అరుపులు వీస్తున్నందుకూ
మధ్యతరగతి తెల్లబోయి నిరాశతో చూస్తున్నందుకూ- ||జండా ||

పలాక సన్నివేశానికి చేరిన
ఘూర్ణుల సాపేక్షయుద్ధంలాగ
యూపస్తంభానికి కట్టివేసిన బలిపశువులా
స్వేచ్ఛా జీవితంలోకి పరుగెత్తడానికి ప్రయత్నిస్తూ
మెలతాడు తెంపుకోవడానికి గింజుకున్న ఏడుస్తూ, తన్నుకుంటూ — జెండా॥

~~[illegible]~~
~~[illegible]~~ సమైక్యగీతాలకు నా [illegible]
~~[illegible] ॥జెండా॥~~
నా [illegible] ఎజెండాకే [illegible] –

కాలుష్యం వలలకోసం లోతుకంటా ఆక్రమించుకు అవతారం లేక —
జెండా విలవిలా కొట్టుకుంటూనే ఉంది

— చొప్పకట్ల చంద్రమౌళి

పతాక సన్నివేశానికి చేరిన
ధూర్తుల స్వార్థ యజ్ఞంలో
యూప స్తంభానికి కట్టివేసిన బలిపశువులా
స్వేచ్ఛా జీవితంలోకి పరుగెత్తడానికి ప్రయత్నిస్తూ
మెడతాడు తెంపుకోవడానికి గింజుకుంటూ లాక్కుంటూ- ||జండా ||

సంక్షేమ గీతాలకు సాల్యూట్ కొట్టి
దారిద్ర్యాన్ని "ఎజండా" కెక్కిస్తున్నందుకూ-
కాలుష్యం వలన ఆకాశంలో కూడా ఆక్సిజనుకు అవకాశంలేక
జండా విలవిలా కొట్టుకుంటోంది.

చొప్పకట్ల చంద్రమౌళి
1937

వేములవాడ, కరీంనగర్ జిల్లా - *505 302.*

ఈ నెత్తురు చిత్తడి ఇంకా ఎన్నాళ్ళు?

పికరాక్రకపు పాడు బతుకునా ముందు
బిడ్డసారి కూర్చి [illegible] బలి బొంబాంకి
తోడిపిల్లలకు విధ్వంసం పాదలచిన
సమాజస్వార్థం   మొదటి తొల్సుకొంది

ఉక్కుపత్తున బాల్యానికి ఇంకా
భరతమాత హస్తం   దొరకదు
రాబోవు విముక్తి యవ్వనానికి   ఇంకా
మార్గం కనిపించదు
నడుం విరిగి మూలకూర్చిన ముదిమికి
సంక్షేమ హస్తం కూడ కానరాదు

ఇంటింటా [illegible] వివాదం
[illegible]
[illegible] కులాల [illegible]
[illegible]
సంఘం [illegible] సామాన్యుల [illegible] సమ్మెరం

ఈదిక్షేత్రం, [illegible]
[illegible]
ఈది [illegible] నిర్మల [illegible]
[illegible] —
[illegible]

పొయిట్రీ వర్క్‌షాప్



ఈ నెత్తురు చిత్తడి ఇంకా ఎన్నాళ్ళు?

ఒకర్నొకరు పొడుచుకునే ముందు
ఒక్కసారి బాధ్యతతో ఆలోచించండి
మీ పిల్లలకు మీరు వదిలి పోదలచిన
సమాజ స్వరూపం మొదట తెల్సుకోండి

గుక్కపట్టిన బాల్యానికింకా
భరతమాత స్తన్యం దొరకలేదు
రోడ్డున పడ్డ యవ్వనానికింకా
విముక్తి మార్గం కనిపించలేదు
నడుం విరిగి మూలకొరిగిన ముదిమికి
సంక్షేమ రాజ్యం జాడ కానరాలేదు

అంతటా నిన్నటి విషాదం - నేటి చింత - రేపటి భయం
అన్నిటా లబ్ధి పొందాలనే అన్నది, కుటిల రాజకీయం
బతుకు ఆరాటాలలో అవనతమైన అవిటి జీవితం
సంఘటిత పడని సామాన్యుల దిశాహీన సమాజం

ఈ వికృతం గతం తప్పిదం నుండి
దూసుక వచ్చిన దుర్మార్గాల గావుకేక
ఈ విషాదం నిర్మల త్యాగాల
స్వప్న భంగం నుండి రాలిన కన్నీటి పతాక

[illegible]

భూతదయను బోధించిన బౌద్ధాన్ని
దేశబహిష్కారం చేసిన నాడే
జాతికి గుండె లేకుండా పోయింది
విజేతల నీతిగా సంస్కృతి శాపగ్రస్తమైంది

ప్రతి మనిషిలో స్వస్వరూప జ్ఞానాన్ని పెంచి
ఆత్మ సంస్కారాన్ని తీర్చిదిద్దాల్సిన మతం
శేష ప్రశ్నల తాత్విక చింతనకు దూరమై
కర్మ కాండల ఘాతుకంగా చెలరేగింది

భారతీయుడందుకే మధ్య యుగాల
మన స్తత్వం నుండి బయట పడలేదు
విజ్ఞతకూ విమూఢతకూ సాగే సంఘర్షణలో
అంతఃకరణల మానవత గెలుపొందలేదు

తరాల తప్పిదాలు యువతరానికి శాపాలు
పురావైభవ ప్రాభవాలు అభివృద్ధి నిరోధకాలు
చరిత్రహీనుల చేతుల్లో యుగ చరిత్ర బందీ
చరిత్ర గతిని మార్చేవీరులు చెదిరిన క్షతగాత్రులు

భూమి బిడ్డల ఉసురు భూమికి మేలుకొలుపు
భూతాపం భూకంపానికి తొలిపలుకు
నిజం నెమ్మదిగా నేల నాలుగు చెరగులా రగిలే నిజం
అబద్ధాల రథం కుప్పలా కూలే కులీన భద్రగజం

అన్నమో రామచంద్రా! అనే దేశానికి
ఆకలి ఎన్నడూ ఆధ్యాత్మికం కాదు
ఆకలిని ఆధ్యాత్మికరించే కైంకర్యానికి
దరిద్రనారాయణుల ప్రతిఘటన తప్పదు

[illegible]

[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]

[illegible]

చరిత్ర గతిని సొంతం చేసుకోదలచిన
మతోన్మాదుల ఆధిపత్య అస్త్రనై వేద్యాలకు,
కడుపు కోతల రామరాజ్యం ఒక హెచ్చరిక
జబర్దస్తీల 'జన్మభూమి' సైతం కష్ట జీవుల కర్మభూమి

ఉసిగొల్పే దైవభక్తి జీవుని పారమ్యానికే ప్రమాదం
ఊపిరాడని విశ్వాసం ఉనికి వికాసాలకే విఘాతం
యుగ సంధిలో పారని మత్తుమందు చివరి ప్రతాపం
తోసుక వస్తూన్న జన చైతన్యంలో భూస్వామ్యం చావు కేక

ఈ నెత్తురు చిత్తడి ఇంకా ఎన్నాళ్ళు?
ఈ కుత్తుకల నుత్తరించే పూనకాలు ఇంకా ఎన్నాళ్లు?
ఈ మండే జెండాల తిరునాళ్లు ఇంకా ఎన్నాళ్లు?
ఈ యుగం మారుతూన్న సంధిజ్వరం ఇంకా కొన్నాళ్లు!

జ్వాలాముఖి
1938

2-3-64/D, తిరుమల నగర్, అంబర్‌పేట, హైద్రాబాదు *500 013.*

ముస్లిం చెట్టు ~~[illegible]~~

ఓ నెకుటాపి పనిముట్లులారా
విశ్వామిత్రునిలా విశ్వాన్ని సృష్టిస్తుపోతాడు
ఆ పార్క్మెంట్లు ఆనంద నిలయాలు
బంపుహౌస్, బ్రిడ్జ్ భవనాలు తాను నిర్మించిన కళాఖండాలే
ఆ కాలం గోడ మీద బల్లి పూర్తించుడు పాకకం వెలుగు చెట్టుకే ముందు
~~[illegible]~~ వెల్లబొట్టుల పోలీసు టెమహా స్తాలను
ట్రాఫిక్ సిగ్నల్గా మార్పు తాకే ముందే
రాత్రి పరిచిన చీకటి గుడారాలను
వెలుగు బాటలకు ఎక్కడం మొదలయినప్పుడు
టాపీ చేత పట్టుకొని పనివారు సంబరంగా మొదలెట్టుకుంటాడు
తాను ఎన్ని మిదల కట్టడములు వేళ్ల పొన్నులు ~~[illegible]~~
వెక్కి పెట్టుతాడు.
తన [illegible] కన్న పిల్లల్ని పస్తులుంచి వేత
[illegible] పిల్లలకు చేయూతనిచ్చినప్పుడు
ఎన్ని మోదాలు [illegible] కు లోనవుతుంది చెప్పుకోను
[illegible] చీకటి రాయిల్లో వెలుగు వెన్నెలను పరచుకోవడానికి
ఆ కాలం [illegible] మాటికి వచ్చినట్లు
టాపీ పట్టి [illegible] వెలుగును లోకం వెంట తెచ్చుకోవడానికి
కూలి [illegible] వస్తాడు
రేపటి ప్రపంచాన్ని పేర్చడు వెలుగు గాలానికి [illegible] వుంటాడు
భవన నిర్మాణాల్లో పోస్తం తన హస్తాలను
తాను కోసుకున్న టప్పి మంటాడు
పార తాడు కట్టిన [illegible] ఇసుక పాలును
చట్టు [illegible] చేతికందించే నర్సుల్లాంటి
పరియాయ కాల దాంటరలను ~~[illegible]~~ తొంట [illegible] పుంటాడు
కట్టడాలను గగనాలు తాకే దాక కట్టి గావాని [illegible] కాని
సంస్కారాలు చేసి టప్పు సంగిన [illegible]

పొయిట్రీ వర్క్‌షాప్



ముఖం చెట్టు

జానెడు తాపీపనిముట్టుతో
విశ్వామిత్రునిలా విశ్వాన్ని సృష్టిస్తూపోతాడు
అపార్టుమెంట్లు, ఆనందనిలయాలు
బంజారాహిల్స్, ఆబిడ్స్ భవనాలు తను నిర్మించిన కళాఖండాలే
ఆకాశం గోడమీద బల్లి మార్తాండుడు ప్రాకడం మొదలెట్టకముందే
తెల్లబట్టల పోలీసులు తమహస్తాలను
ట్రాఫిక్ సిగ్నల్స్‌గా మార్చుకోకముందే
తాపిచేత పుచ్చుకొని పనికోసం దేవులాట మొదలెడుతుంటాడు
తాను ఎన్నిమడతకుడుముల శేషపాన్పులు
చవి చూచింది లెక్క పెట్టుకోడు
చీకటిరాత్రుల్లో చంద్రుడు వెలుగువెన్నెలను వెదజల్లుకోవడానికి
ఆకాశం మీదికి వచ్చినట్టె
తాపి మేస్త్రీ తన శ్రమ వెలుగును లోకం మీద వెదజల్లుకోవడానికి
కూలి అడ్డమీదికి వస్తాడు
అతనెప్పుడు కంట్రాక్టరు పిలుపుగాలానికి చేపపిల్లలా వేలాడుతుంటాడు
భవన నిర్మాణాల్లో పొద్దస్తం తనహస్తాలను
ఫాను రేకుల్లా త్రిప్పుకుంటాడు
పారకాడు కల్పిన సిమెంటు ఇసుక మాలును
తట్టలో తనచేతికందించే నర్సమ్మలోని
పరియాచకాల దొంతరలను కొంత సేపు పేర్చుకుంటాడు

పొంచి చూసే కాలం నాయకుడి కిరీటమై చెలరేగుతుందని బాపి పస్తే,
శిలాన్యాసం నిర్ణయం చెప్పాకే కత్తులెన్ని పక్కా నాన్ననుకుంటుంటాం
బిడ్డని మనికట్టుకు బంగారుగా అల్లుకుంటుంది నాటిస్తామనుకుంటుంటుంది
ఇమ్మర్పణ్ణాన్నప్పు ఆకలి ఎక్కువ బుగ్గిగిస్తా గు

వాని ఉదరం ఎప్పుడు చూసినా నిండి నిండని
తెలంగాణా ప్రజల పెళుసు చిత్తు తన్నిసుంది
అమ్మలు కూలినా నాన్నా కాపుదినాల
పల్లె బడి నుంచి పట్నం దాకా
ఒరగని టానిక్ లా కదిలి వస్తున్నాడు
తన చెమ్మ మన్న సూరు దారాన్ని సుంకెలకు కడ్తుంటాడు
మిన్నను కన్న మాయకు కన్నీటి ధారగా చూసుకుంటాడు
~~కృత్రిమ రహస్యం బెలుగు జీవనానికి దారులు రహస్యానా బెలుగుడు~~
మయూరం మిన్నంటిన తన్నకు పట్టు వాసంలా
రేకుల చెట్ల కింద, తన వందల పాకల కింద నో సింహాసనం
~~[illegible]~~
~~[illegible]~~
~~[illegible]~~
తంపట్ల కృషి ప్రాణ సంపద తక్కెడలో
తన శ్రమశక్తిని విస్తృత పరుచుకుంటాడు
తం. పిచ్చిది ఇచ్చే వారం వారం కూలి వ్యాపారం
నొగ్గ వాగులెన్ని ఎవెన్ని చూసి కాని
వాని ముఖం చుట్టూ నవ్వుల పూలను విరియ పూస్తుంది.

—— ——   టి కృష్ణ బాబు

కట్టుడాలను గగనం చుంబించేదాక కట్టే 'గోవా' నిర్మించుకొని
హస్తరికారి చేసేటప్పుడు సింగిని చూసేవాళ్లకు
తాపిమేస్త్రి పారచూట్ ద్వార భూమికిచేరే పైలట్ లా ఉంటాడు
అల్యూమినియం డబ్బాగిన్నెలోని చద్దన్నాన్ని తింటూనో
బన్ను ముక్కను చాయగిలాసలో ముంచుకొని నోట్లేసుకుంటూనో
మధ్యాహ్నపు ఆకలి ఎద్దును బుజ్జగిస్తాడు
వాని ఉదరం ఎప్పుడు చూసినా నిండీ నిండని
తెలంగాణపు చెఱువులా కన్పిస్తుంది

అమ్మతిడితేనో నాన్న కొడితేనో
పల్లెఅడవి నుండి పట్నవాసపు జూకు
ఒరన్గుటాన్ లా కదిలి వచ్చినవాడు

తనతో తెచ్చుకున్న గుండు దారాన్ని గుండెలకు అద్దుకుంటాడు
మెట్టును కన్నకూతురు కన్న ఎక్కువ ప్రేమగా చూసుకుంటాడు
మయూర జీవితంలా కన్పించే పట్నవాసంలో
రేకుల శెడ్డుల కిందనో, ధనవంతుల పాకలకిందనో నివాసం
కంట్రాక్టరు మోసపు తక్కెడలో
తన శ్రమ శక్తిని వస్తువు చేసుకుంటాడు
అతడు వారం వారం ఇచ్చే బట్వాడాలో
నోట్ల కాగితాల్ని చేతుల్లో చూసుకొని,
వానిముఖం చెట్టు - నవ్వుల పూలను విరియ బూస్తుంది.

టి. కృష్ణమూర్తి యాదవ్
1939

మయూరి మార్గ్ *1-10-104/47/1*, బేగంపేట, హైదరాబాదు *500 016.*

[illegible]

[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible] 313
[illegible]
[illegible]
[illegible]

పొయిట్రీ వర్క్‌షాప్



నిర్విరామ పోరాటం

మనిషికి మూగకళ్ళ ఊసులు తెలుసు! బాసలు తెలుసు! బాధలూ తెలుసు!
క్రౌర్యం తెలుసు! కాపట్యం తెలుసు! మాయ తెలుసు! మత్సరం తెలుసు!
ఎదిరి కళ్లలోని ఆర్తి- అసూయ, ఆశ, ఆకాంక్ష, జయాపజయాలన్నీ తెలుసు!
భూగోళం సమస్తాన్నీ కళ్ళలో నింపుకొనడం, వొంపుకొనడం తెలుసు!
ఎదుటి మనిషిని కళ్ళతోనే చదవడం, చావబాదడం తెలుసు!
ద్విపాదికీ - చతుష్పాదికీ తేడాయిదే!
ద్విపాది మనిషే జనారణ్యంలో రారాజు!
చతుష్పాది సింగం నిర్జనారణ్యంలో మహారాజు!
దాని కళ్ళకు గూడ అనుకారం అనుకంప తెలుసు!
క్రౌర్యం తెలుసు, కానీ కాపట్యం తెలియదు!
అది ఆకలేసినప్పుడే జూలు దులిపి ఆవులిస్తుంది!
ఘోరారణ్యాలూ, గిరికందరాలూ దద్దరిల్లేలా రణగర్జన చేస్తుంది
గురిపై గురువుగా లంఘిస్తుంది, పొట్ట నింపుకుంటుంది
మళ్ళీ కడుపు నకనకలాడే వరకు జీవాల జోలికి పోనేపోదు!

[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]

కానీ, మనిషి ఆకలిగాకున్నా, అజీర్తితో వాంతులు, భేదులు అవుతున్నా
ఇంకా ఆవురావురు మంటూనేవుంటాడు!
తాను సగం పొద్దుకు చచ్చేవాడైనా
నందకాడ చచ్చిన వాడి దస్తుకోసం కక్కుర్తిపడతాడు
గుంజుకుంటాడు, నంజుకుంటాడు, అభినవ బకాసురుడౌతాడు!!
ఇక మృగం -

పెంటి ఎదైనప్పుడే పోతు జతకడుతుంద
మందలోకి మరోపోతు దూరిందా తరిమి తరిమి వేటాడుతుంది
కానీ, స్వజాతి మాంసాన్ని తినడం మాత్రం సకృత్తు!
అయితే, వంట్లో బలమున్నంత వరకే దాని బలుపు, బలగం!
జవమున్నంత వరకే దాని జబరు, జీవనం!
ముదిమి ముంచు కొచ్చిందా-ముప్పు తప్పని సరి!

సాటి జంతువులు దరిదాపుల్లోకి రావు, రానివ్వవు!
పరువంలో కారడవులను గడగడలాడించిన మృగరాజు
అశక్తతతో, అవిటిబతుకుతో, ఆకలితో అలమటించి చావాల్సిందే!
మృగం సంగతి మనిషికి తెలుసు
మనిషి మర్మం మాత్రం మరొకంటికి తెలియదు!
చతుష్పాది రుతుధర్మం ద్విపాదికి గిట్టదు
పోరుగువాణ్ణి జుర్రేసి బలవాలనేదే వాడియావ!
అలాంటి మనిషికి అధికారం అబ్బిందా మదం కళ్ళకు ఎగదట్టిందే!
టెక్కెంపై కెక్కి నిక్కి నీల్గుతాడు! నరవాహన మెక్కి స్వారీచేస్తాడు!
రౌడీల దండుతో రాజ్యం చేస్తాడు! దండుకోవడానికి రెండు చేతులూ
చాలవని వా పోతాడు!
జవ సత్వాలుడిగినా జబరు తగ్గదు! చపలత్వం పోదు!
దుశ్శాసనుణ్ణి మరపిస్తాడు! అపర కీచకుడౌతాడు!

ధరిణి చాపగా చుట్టి చంకన బెట్టుకున్న దైత్యనాధుడౌవుతాడు!
దేశ సంపదనూ, దేశాన్నీ దిగ మింగడానికి ఆరాటపడతాడు!
అసమదీయులకు తాయిల్లం పంచుతాడు!
తసమదీయులను శంకర గిరిమాన్యాలు పట్టిస్తాడు!
సాటి మనిషినే చడీ చప్పుడూ లేకుండా గుటకాయిస్వాహా చేస్తాడు!
కడుపు మండిన వాళ్లు కట్టగట్టి తిరగబడితే
ఎప్పుడో, ఎక్కడో, దిక్కులేని కుక్క చావు చస్తాడు!
అందుకే, మనిషికి లోచూపు అవసరం!
మంచీ - చెడుల సమ్మిశ్రణం మనిషి
చెడును చెండాడి, మంచిని ఉద్దీపనం చేసినపుడే మనిషి మనిషౌతాడు!
మనీషి అవుతాడు - మహనీయుడవుతాడు!
అందుకే మనిషి మనిషిగా బతికేందుకోసం
మనిషి మనిషిగా ఎదిగేందుకోసం
అవసరం నిర్విరామ పోరాటం!

శ్రీకాంత్
1939

C/o విశాలాంధ్ర ప్రచురణాలయం, బాంక్ స్ట్రీట్,
హైదరాబాదు **500 001.**

అసత్యైన వృత్తం

17-9-79

అందంగానే వుంటుంది
కలవు పువ్వులా కొత్తగా కబుర్లు చెప్పుకుంటూ
పాలయుగ వాలికిస్తూ చూపులు పొగిడేస్తూ
ఎగిరే వాసనల్ని మెదిలే రుచుల్ని
మనసుతో ఆఘ్రాణిస్తూ
పిట పిటలాడే కోర్కెల్ని
నా బాగా ఒకటి అది అలాంటిది
[illegible] పాలు పరిచే కొరకే
కొత్తగా మొగ్గల్ని సాగదీసి పరుగులు
తిన్నగా అంతరాల ఒక కళగా ప్రచారం చేసేవాళ్ళని
బాధ్యానికి అందంగానే వుంటుంది
నిజము అసహ్యంగానే వుంటుంది
కనిపించే ప్రతి పేరును మెదిలిస్తూ స్వప్నాల
నా అస్తిత్వం గాలి మూలలోకి ఎగిరిపోయేట్టు భయం తో
రెండింటా రక్తం ముద్దై పోతుంది
దాని రుచిని వాసనని పట్టుకుంటూ పోతుంటానే
ఎంతో అంతరం మింగేసి పలుచారి రెండు దిక్కుల్లో పడి
కొత్తగా కూడా కలలు లేని యుగాలకి
చేసే రక్తం ముద్దల్ని రెండు కాలానికి
ఒకటి కలుపుతూ నాకు వరకూ సాగిపోతుంది అని భయం
భయంగా

పొయిట్రీ వర్క్‌షాప్



అసహ్యమైన అనాగరిక దృశ్యం

అందంగానే వుంటుంది
కడుపునిండితే కమ్మగా కబుర్లు దొర్లిస్తూ
హాయిలు వొలికిస్తూ చూపులు పోగేస్తూ
ఎగిరే వాసనల్నీ, మెదిలే రుచుల్నీ
మనసుతోనే ఆఘ్రాణిస్తూ
పిటపిటలాడే ప్లేట్లల్లోంచి
నాజూగ్గా ఒకటో అరో అందుకుని
అంటీ అంటనట్టు పావోపరకో కొరికి
క్షణాల్నీ నిమిషాల్నీ సాగదీసుకుంటూ
తినడంకూడా ఒక కళగా ప్రచారం చేసే వాళ్ళని
చూడ్డానికి అందంగానే వుంటుంది

నిజమే అసహ్యంగానే వుంటుంది
కడుపులో ఆకలి
పేగుల్ని మెలేస్తున్నప్పుడు
నోరిప్పితే గాలే దూరిపోతుందన్న భయంతో
అడ్డంగా అన్నం ముద్దేదూర్చి
దాని రుచీవాసనల్ని పట్టించుకోకుండానే
అమాంతం మింగేసి పలబారి
అందరి దృష్టిలోపడి
క్షణంకూడా ఆలస్యం చెయ్యక
చేస్తే అన్నంముద్దల్ని అందుకోవడానికే

బాల్యమున్నవాళ్ళు బాల్యస్మృతి మరొకటి

~~[illegible]~~ చివరికి వాళ్ళ కవిత్వం సగభాగం ఖర్చు

అన్నింటిపట్ల మరొకటి తెలియనట్టు

లేదా ~~[illegible]~~ ఆర్తిగా అన్నింటినీ వాళ్ళని

చూడ్డానికి అసహ్యంగానే వుంటుంది

నిజమే ఒప్పుకుంటాం

కాని మన ~~[illegible]~~ ఆకలి మాటేమిటి ?

దానికోసం తన బాల్యమున్నవాళ్ళనే వ్యక్తి తోలు

ఇదే జీవిత సూత్రంగా

ఆరాటంగా అనగా కన్నీళ్ళను నవ్వులను కూడా

~~[illegible]~~

సిగ్గు ఎగ్గు విడిచి, న్యాయం ధర్మం మరిచి

చూడ్డానికి అసహ్యంగానే వుంటుంది మరి

[illegible]

ఆకలి పేగులే నోటివరకు సాగివచ్చేస్తాయని
భయం భయంగా
చుట్టూ వున్నవాళ్ళ చూపుల్నీ మాటల్నీ
చివరికి వాళ్ళ ఉనికిని సైతం మర్చి
అన్నం తప్ప మరోటి తెలీనట్టు
ఆబగా ఆర్తిగా అన్నంతినేవాళ్ళని
చూడ్డానికి అసహ్యంగానే వుంటుంది


నిజమే ఒప్పుకుందాం
మరి డబ్బు ఆకలి మాటేమిటి?
దానికోసం
తన చుట్టూ వున్నవాళ్ళనే మర్చిపోయి
అదే జీవిత పరమార్థంగా
సిగ్గూ ఎగ్గూ విడిచి న్యాయం ధర్మం మరిచి
దొడ్డిదారుల్లోనూ అడ్డదారుల్లోనూ
ఆబతో ఆరాటంతో డబ్బు కూడేసే వాళ్ళను
చూడ్డానికి
మరీ అసహ్యంగానే కాదు అనాగరికంగానూ వుంటుంది

శీలా వీర్రాజు
1939

2/c బ్రహ్మానంద కాలనీ, మలక్ పేట, హైదరాబాదు 500 036.

[illegible]

పొయిట్రీ వర్క్‌షాప్



రచయిత రాయని నాటకం

ఒక మహానాటకం నడుస్తోంది
నాటకవేదిక భగభగమండే భారతదేశం
బహుశా బ్రహ్మగానీ బ్రహ్మంగారు గానీ
వ్యాసుడు గానీ వాల్మీకి గానీ
ఈ నాటకాన్ని రాసిన దాఖలాలు లేవు
ఇంత రాక్షసంగా ఏ రచయితా రాయడు
ఇంత హీనవిలువలు
ఏ రచయితా వూహించలేదు.

దీన్ని నాటక మందామా
లేక రాజకీయమందామా
లేక వ్యాపార మందామా
ఇక్కడ రాజకీయమే
సరయిన వ్యాపారం

ఆర్భాటం తప్ప
ఆశయంలేని నటులు
రంగులూ హంగులూ తప్ప
వాక్శుద్ధిలేని నటులు

ఆర్భాటం తప్ప
ఆత్మలు లేని నటులు
తెరముందొక మాట
తెరవెనుకో మాట
ప్రజాసేవ పేరుపెట్టి
ఆడుతున్నారో మహానాటకం
ఇది రచయిత రాయని నాటకం

ప్రతి పార్టీ నాయకులూ
ఇందులో పాత్రధారులు
ఆరంభం అంతం సమయం సందర్భం
ఫలితం ప్రయోజనం వీళ్లకనవసరం

115

నిన్నటి నాయకుడు
నేటి ప్రతి నాయకుడు
నిన్నటి ప్రతి నాయకుడు
రేపు మరింత పెట్టుబడి పెట్టే
బడా నాయకుడు

ఎప్పుడో గాని రంగం మారదు
ఎప్పుడో గాని ప్రవేశించిన పాత్ర
నిష్క్రమించదు
ఈ రాజకీయంలో
రాద్ధాంతమే సిద్ధాంతం.

మృత్యువు కబళిస్తే తప్ప నిష్క్రమించరు కానీ
మృత్యువును కూడా భయపెట్టే నాయకులు
ప్రజలే యీ పాత్రధారులను
బలవంతంగా యీడ్చేస్తే తప్ప
రంగస్థలం విడిచిపెట్టరు

ఈ నాటక రసం
వీరం కాదు ఉత్తి విషాదం కాదు
హాస్యం కాదు ఉత్తి అపహాస్యం కాదు
శృంగారం కాదు ఉత్తి శృంగభంగం కాదు
నాయకులు
ప్రజల పచ్చినెత్తురు పట్టు పగలు
తేనెలాగ జుర్రుకు తాగే భీభత్సం

ఎన్నికలప్పుడు తెరలేస్తుంది
మైకులు మైకంలో
వాగ్దానాలు గుప్పిస్తారు
అబద్ధాన్ని నిజమని నమ్మింపజేసే
నిజాన్ని అబద్ధంగా భ్రమింప జేసే
ఈ నాటకాన్ని ఏ రచయితా రాయలేదు
ఏ రచయితా యింత కర్కోట నాటకం రాయడు

ఈ రాజకీయ వ్యాపారంలో
పేదల బాధలకి కన్నీళ్ళు కారుస్తూ
మధ్య మధ్య తమ రంగులు

116

వెలిసి పోతున్నయేమోనని వులిక్కిపడి
తాము సాగిస్తున్న
రాజకీయ ప్రయోజనం
ప్రజలకు - బీద ప్రజలకు
సమాజ న్యాయం చేకూర్చడమేనని

భూమీ ఆకాశం బద్దలయ్యేట్లు
నినాదాలు యిస్తారు
అహింస మన ధర్మమని
లాఠీలతో చెబుతారు

ఇక్కడ రాద్ధాంతమే సిద్ధాంతం
ఆర్భాటం తప్ప ఆశయం లేని నటులు

ఇక్కడి రాజకీయం
వ్యాపారాలన్నిటికీ సామ్రాట్టు
సమాజమే పెట్టుబడిగా సాగే మహా వ్యాపారం
రంజయిన వ్యాపారం

ఇంక చాలు
ఈ క్షణం
ప్రజలు ప్రేక్షకులుగా వుండడమో
నిర్మాణవేత్తలుగా మారడమో
నిర్ణయించుకోవలసిన సమయం

ఇంక చాలు
ఇది ప్రజల తెరదించవలసిన నాటకం
ఇది ప్రజలే తీర్చి దిద్దుకోవలసిన సమాజం.

నగ్నముని
1940

యమ్.యస్. 87, మలక్‌పేట, హైదరాబాదు 500 036.

అదే బాలలంటే కదా! ✓

[illegible]

[illegible]

[illegible]

పొయిట్రీ వర్క్‌షాప్



అదే తాతలనాటి గల్లీ

పాముల్లా మెలికలు తిరిగే
అవే తాతలనాటి గల్లీలు
తమలోకి నడవమని ఎవ్వరినీ ఆకర్షించవు
రోజువారి బతుకే మరీ నడిపిస్తుంది!
ప్రతిమూలలో ఊపిరి పీలుస్తున్న
జీవన నగ్నత్వంలో కళ్ళు తెరవమంటుంది.

సైకిల్ పైడిల్‌పై నా కాళ్ళు
మళ్లీ ఆ ఇరుకుసందుల్లోకి తోయగానే
నా చిన్ననాటి స్మృతులు దులిపిన
గడిచిన దినాల దుమ్ము వెంబడి....
బహాదూర్‌యార్ జంగ్ రోడ్డు పక్క సందుల్లో
ద్వీపాల్లా వేలాడుతున్న
నయాసంపన్నుల మేడలవైపు...
అవే గోనెసంచుల పర్దాలు
మరకలుపడి చిరిగి
వేలాడుతూనే వున్నాయి ఇప్పటికీ
తరతరాల జ్ఞాపకాల మార్గాలపై...
ఈనాటికీ విరిగిన ఎముకల్ని మాలీష్ చేసి
మరమ్మత్ చేస్తున్న రజాక్ భాయీ,
పాత బెంచీపై కూచుని
సులేమానీ (మరిగిన టీ డికాషన్) తాగుతూ
ఖంగు ఖంగుమని దగ్గుతున్న ముసలితనం.

ఎండి[illegible] [illegible]
[illegible] రాష్ట్ర [illegible]
పగిలి[illegible] కిల్లల అద్దాల [illegible]
అలంకరించి[illegible] కర్ర [illegible]
మసీదు నమాజు [illegible] సూర్యుడికి కిరణాలు
[illegible]
ఊరపల [illegible] ఏంటో
అధర్మ [illegible] పరిష్కారం [illegible] చిన్న పిల్లలు.
ఆవ [illegible] [illegible] [illegible]
కాలాన్ని [illegible] [illegible]

దారిద్ర్యం - పెరిగిన ధరల
సామ్రాజ్యవాదం [illegible] ఇనుపడేగ
అధికార రాజకీయాలన్నీ

మనిషి [illegible] [illegible] [illegible]
మొండి [illegible] [illegible] నిత్యం

[illegible] ఇరుగో సంచులు [illegible]
[illegible] [illegible] [illegible]

— నిఖిలేశ్వర్

ఎండిన నాన్‌రొట్టె ముక్కలను
పగిలిన కలల అద్దాల షోకేసులో
అలంకరించి అలసిన బేకరీ అబ్బుల్లా!
మసీదు చుట్టూ సూర్యుడి కిరణాల్లో
మెరుస్తూ కొక్కేలకు వేలాడిన మాంసం,

లోపల ప్రార్థనా స్థలంలో
అరబ్బీలో వర్క్ చేస్తున్న చిన్నపిల్లలు.

అవే సైకిళ్ళు అద్దెకిచ్చే దుకాణాలు
విరిగిన కుర్చీలున్న చాయ్ హోటళ్ళు
కొవ్వొత్తి వెలుగులో కుడుతున్న దర్జీ,
దారిద్ర్యం పెరిగిన ధరల
సహజీవనంలో ఇమడలేక
అధికార రాజకీయాల్లో
మనిషి చెక్కిన పురాతన కట్టడాల్లో
మత దాహాన్ని తీర్చే నిమిత్తం
తప్పిపోయింది ఈ ఇరుకు సందుల్లో
అలసటలేని సామాన్యుడి జీవితం!!

నిఖిలేశ్వర్
1940

2-2-647/185/1-/A, శారదానగర్, హైదరాబాదు 500 013.

అదృశ్యం దృశ్యమైనప్పుడు...

కాలప్రవాహం [illegible] ఓ మజిలీ లాగేస్తే...


స్మృతి

అనునయంతో నన్నిట్లా
ఎన్నాళ్ళు నాతో ఉంటావు
[illegible] నా [illegible] నేను బండనై / [illegible] [illegible] పదబంధాలు [illegible]
వాళ్ళు [illegible]
ఎందరు పిల్లలు
నాకా ఒక్కటే పాప
బాగ చేశావు...
మరి మాకా
నీ బాబు రేపు...
అంత బాధపడ్డావా...
ఏం లాభం ఏమన్నా మనసిచ్చి [illegible] వినదు

వేరాయిగా జ్ఞాపకం వస్తుంది [illegible]
[illegible] మబ్బుల వచ్చినా [illegible]
నిజంగా [illegible] చిన్నప్పటి [illegible]
[illegible] కళ్ళున్న [illegible] పంచెలా
[illegible] [illegible]
[illegible] [illegible]
[illegible] [illegible] విగ్రహంలా
[illegible] [illegible] [illegible]

పొయిట్రీ వర్క్‌షాప్

అదృశ్యం దృశ్యమైనప్పుడు.....



అవునవు విన్నాళ్ళూ
ఎన్ని వాక్యాల గొలుసులు ఒరుసుకున్నై
అందమైన బ్రేస్‌లెట్ల పదబంధాలకి బందీనై

పోల్చుకోలేదు కదూ
ఎటులోర్తునే మనసాని
కావేరీలో సావేరీ రాగం తీస్తూ

ఎందరు పిల్లలు
ఎందరోనా ఎవరితోనా ఈ
విశ్వపు తీగలాగితే సంతానపు డొంకంతా....

పాపామ్యాగనీలోనూ టింకట్యూబ్లోనూ
చలి చీమలచేత చిక్కి చస్తిరి వాళ్ళంతా
ఏం దునియాఏవన్నా మునిగి పోతుందా

హఠాత్తుగా గ్యాపకం వొచ్చింది పాపం
నిరాధారంగా ఆ మబ్బులన్నీ అలా వేలాడుతూనే వున్నాయని
ఈలోగా సెపియా బ్రెవ్‌లో అడాలసెన్స్ వెలిసిపోతుంది

ఇల్లా వాకిలా ఇల్లాలా నిర్మానుష్యంగా వుంది
పది రోజుల్నించీ ఉత్సవ విగ్రహం ఊరేగుతూంది
పూజారి తెల్లార్జామున రాలిన లోలాకుల్నేరుకుంటున్నాడు.

నా కన్నీళ్ళు ఎవరూ [illegible] గాని [illegible] పట్టుకొన్నారు
[illegible] [illegible] [illegible] [illegible] [illegible]
[illegible] [illegible] [illegible] ఈ [illegible] [illegible]
ఆ భాష [illegible] [illegible] [illegible] [illegible]
ఒక [illegible] [illegible] [illegible] [illegible] [illegible]

ఇక భాష సంభాషణ ప్రవర్తన ప్రతిపదానికీ
~~ప్రతిపదార్థానికి [illegible] [illegible] [illegible]~~
~~[illegible] [illegible] (be) [illegible] [illegible] [illegible] (being)~~
~~[illegible] [illegible] [illegible]~~

[illegible] గాని [illegible] [illegible]
ఆ [illegible] [illegible] [illegible] [illegible]
ఇక [illegible] [illegible] [illegible] [illegible]
[illegible] [illegible] [illegible] [illegible] [illegible]
[illegible] [illegible] ఆ [illegible] [illegible] [illegible] గాని

— [illegible]
2.30 pm 23/7

ప్రీస్టే బిస్తయ్యాడు 'మెడోనా విత్ ది చైల్డ్'ని
పాత పేపర్లుకి అమ్ముకొంటున్నాడు నూజీడీలు తింటూ
ఏక సంఖ్య లాటరీ టిక్కెట్లు చించుకుంటూ

వాక్యాన్ని ఎవడు రాసాడోగాని వాణ్ణి చితక బాదవాలి
వాక్యాంతాన బిందువు పెట్టిన వాడికి స్పాట్ పెట్టేయాలి
హాయిగా ఏడుస్తో ఓ రెండు విసర్గలు పెట్టుకోక

ఎందుకీ వ్యాకులత పర్వీన్ సుల్తానా
గాయాన్ని గీతంగా ఎందుకు గురూ సైగల్
కవిత్వాన్ని క్రీస్తు ప్రేమగీతంలో పాడే కుష్ఠురోగి 'మో'లా


ఒక బిందువైనా ఒడదు వీడదు కానీ
భాష సంభాషణ ప్రవర్తనలన్నీ
శబ్దాశ్రయ హాస్యంలా ప్రతి పదార్థాన్నాశిస్తాయ్

గొంతులో ఉండుండి ఓఉండ చుట్టుకుంటుందదేమిటో గానీ
ఇక కక్కలేకా మింగలేకా ఆ కాన్సర్ ఉండని
ఉంగలు చుట్టుకొని మరచిపోయిన అనుభూతుల మీద
ఉమ్మేసుకుంటూంటాను
నీ మీద.

'మో'
1942

"ఛాయ", జర్నలిస్ట్ కాలనీ, మొగల్రాజపురం, విజయవాడ ***520 010.***

పొయిట్రీ వర్క్‌షాప్



దస్తూరి

రహస్య నిశ్శబ్దంగా మాట్లాడటం తెలుసు నాకు
ధమనుల్లో శిరల్లో అతి నిగూఢంగా సంభాషించ గలను
సంకేతంలోని సంకేతాన్ని, పదంలోని పదాన్ని అందుకోగలను
పదాల నీడల్లో పొర్లాడుతున్న సూకర వాతావరణాన్ని పసికట్టగలను.
వాక్యాలు అందుతాయి.
ఆర్తి అంటుకున్న వాక్య సందోహ మేఘాల కింద
ఏదీ నిబ్బరంగా నిశ్చింత ప్రశాంతంగా వుండలేదు.
ఒక పద చిత్రం వెనక
పరమ బీభత్స సన్నివేశాన్ని స్వీకరించగలను,

నివురుగప్పిన నిప్పుకీ, నిత్యవసంతాలకీ సంబంధం వుందేమో
తెల్సుకోవాలి
నీతికీ, నియంత్రణకీ, ప్రజాప్రేమకీ, పరమ నిర్బంధానికీ
ఉన్న అంతులేని బంధుత్వమేమిటో గూడా తెల్సుకోవాలి,
కత్తుల పాదాలతో ప్రజాస్వామ్యం ప్రజలకుత్తుకల మీద
కరాళనృత్యం చేస్తుందని ముందుగానే తెలుసు మాకు.
ఒక సూత్రం
వ్యవస్థీకృతమైనప్పుడు శిలా సదృశమౌతుంది
ఎదిగే ప్రాణశక్తి కోల్పోయి
మూలసూత్రానికి విరుద్ధంగా వికృతంగా జన్మిస్తుంది.
సూత్రాన్ని సృష్టించేవాడూ, ఆచరించి అమలు జరిపేవాడూ మనిషి
మనిషిని మహోన్నతుని చేసే
సూత్ర పరిధిని నిర్ణయించటం అంత సులభం కాదు.

[illegible]

దట్టంగా పొగ కమ్ముతుంది
పొగమంచూ కురుస్తుంది; ముఖాలు
ముఖావశేషాల్తో భీతిగొల్పుతాయి.
ఒక శ్వేత వస్త్రమేదో
విశ్వంమ్మీద ఆవరిస్తున్నట్లుంటుంది.
దాన్నిండా హత్యల ఆనవాళ్ళు స్పష్టంగా కనిపిస్తాయి.
మానవ సంచార ప్రదేశాల్లో మృగాలు యధేచ్ఛగా సంచరిస్తుంటాయి
నరమాంస భక్షకులు గుంపుల్లో కలిసిపోతారు.
ఒక నరమాంస భక్షకుని బంధించటానికి
మనం మరో నరమాంస భక్షకుని ఆశ్రయించవలసి వస్తుంది.
మానసిక పర్యావరణ సమస్య ప్రమాదస్థాయికి చేరుతుంది
మనిషిలోని 'ఓజోన్ పొరలు'-బద్దలవటం గమనించవచ్చు.
ఎవడు ఏమిటో తేల్చుకోలేని స్థితి
ప్రతి ఒక్కడూ ఒక్కొక్క మయసభ
అందరూ యక్ష ప్రశ్నలు వేసేవాళ్ళే-
ప్రత్యుత్తరాల్లేని ప్రమాద సూచికలు.
ఒక్కొక్కడు ఒక్కోరకంగా బయటికి వస్తాడు
బయటికి వచ్చినవాడు పరమ బుద్ధిమంతుడౌతాడు.
ఇక చూడు ప్రవచనాల ప్రవాహం మొదలవుతుంది.
ఎలాంటి నిషేధానికైనా వ్యతిరేకిని నేను
నిషేధం పిరికి తనానికి గుర్తు;
ప్రజల మీద నమ్మకం పోవటానికీ, రాజ్యహింసకీ
రాజ్య బలహీనతకీ అదొక బ్రహ్మాండమైన అద్దం.

* * *

మాకు కాపలాకాస్తున్న శవమ్మీద
సూర్యుడితో సంతకం చేస్తున్నాం
భూమి లోపలి పొరల్లో అగ్ని లిపిగా అల్లుకుంటున్నాం.
నిజానికి నేడు
ప్రజల రహస్య భాష తెలిసినవాడే కవి.

కె. శివారెడ్డి
1942

6-1-711, ఖైరతాబాదు, హైదరాబాదు 500 004.

పాత్రలు ✓ 18-9-78

~~[illegible]~~ X

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible] [illegible]

[illegible]

[illegible]

[illegible]

అన్ని కళ్ళు [illegible]

అన్ని కళ్ళు [illegible]

[illegible] –

[illegible] –

[illegible] –

[illegible] –

— [illegible]

పొయిట్రీ వర్క్‌షాప్



పావురాలు

చూడు

పూజారి చేసిన గుడిగంటల సందడికి
ఆలయ గోపురాల నుండి
ఎగిరిన పావురాలు

ప్రభువు ప్రార్థన కోసం
పాస్టరు చర్చి తలుపులు తెరచినపుడు
ఎగిరిన పావురాలు

'అల్లా-హో-అక్ బర్' మౌజన్ పిలుపుకు
మసీదు మీనారుల నుండి
ఎగిరిన పావురాలు

అన్నీ కల్సి తిరుగుతున్నాయి
అన్నీ కల్సి తింటున్నాయి

కాని—
పూజారి!
పాస్టర్!!
మౌజన్!!!

బోయ జంగయ్య
1942

5-9-214, మాన్యం చెలక, నల్గొండ *508 001.*

కొత్త భూమి
[illegible]

[illegible]

కొండ [illegible] కట్టు [illegible] దోచుకుంటే
మన కొందరు శ్రమ [illegible]

రెండూ చాలా చాలా తేలికయినవే
ఇందరూ కొందరికే సంపాదించటం చాలా తేలికే
అందరూ అందరి కోసం ఉత్పత్తి చేయటం చాలా కష్టం
ఇప్పటివరకు
[illegible]
ఒక [illegible] మేలుకొలుపు [illegible]
పైకెగిరి [illegible] ముందు [illegible] ఒకటి [illegible]
ఆకాశం [illegible] సూటిగా చేయటం మొదలవదు
[illegible] నుండి [illegible] విస్తరించు కోని
పాక దశకి [illegible] చేయాలి

[illegible] [illegible] [illegible]
మాత్రం [illegible] [illegible]
[illegible] [illegible] [illegible]
ఉద్యమం [illegible] ఉద్యమం
అందరి కొరకు అందరూ
[illegible] [illegible] [illegible]

[illegible]
(శ్రీరంగం [illegible])

పొయిట్రీ వర్క్‌షాప్



కావ్య భూమి

అందరూ అందరి కష్టాన్ని
దోచుకోవడం సాధ్యంకాదు కాని
అందరూ కొందరి కష్టాన్నే
కొల్లగొట్టడం చాలా తేలికయిన పని
అందరూ అందరినీ సంహరించడం సాధ్యంకాదు కాని
అందరూ కొందరినే కడతేర్చడం చాలా తేలికైన పని
ఒకరి భుజం మీద వేరొకరు స్వారీచేయడమా
వరుస క్రమంలో సహపంక్తిని మనం
భుజస్థాలన చేస్తూ నిలుచోడమా
ముందు అదీ తేల్చుకోవాలి అందరం
ఎవరి అశ్వంమీద వారు స్వారీచేస్తూనే
సాటి అశ్వకుల్ని చినుకుల మధ్యనుండి తీసుకుపోయి
వాల్ దూకి దూసుకుపోతూ గోల్ చేయాలి
మేఘాలు జయించి తొలకరిజల్లు జాపోసన పట్టాలి
ఆకాశం అంత ఎత్తు ఎదిగి
మెరుపు దివిటీలు వెలిగించాలని ఎవరంతట వారే
భూమ్యాకాశాల మధ్య చరిత్ర సృష్టించాలి ఎవరిచేత్తో వారే
అంతవరకూ ఎవరికివారే యమునా తీరే
అందుకు గుర్రంమీద గుర్రం పూన్చి
నిచ్చెన వేయడం కుదరని పని
ఆ ఎత్తుకి మనిషిని ఎగదోయడం జరగని పని

గాయత్రం
రెండు [illegible] చూపుడుకం మీద
నిశ్శబ్దం నిర్మాణం పోతుంది.
సముద్రం లోతుల [illegible] వేల వేసుకుంటుంది.
మెరుపు దివ్వెల వెలిగించాను నేను
[illegible] నడుమ చరిత్ర సృష్టించాను నేను.
[illegible] పడివున్న జనం
[illegible] కింద [illegible] వెళ్లిపోయాయి
కెంపుల [illegible] ([illegible]) [illegible]
మంచికి సహజ జీవనం
నా [illegible]
మొన్న [illegible] - - - -

[illegible] నా - - -

శక్తి వికాస లక్ష్యం
మానవ వికాస లక్ష్యం
జీవ వికాస లక్ష్యం
[illegible]

[illegible] ప్రాణాంతకం

[illegible]

అశ్వం ప్రక్క అశ్వం జత చేయాలి
వాక్యం ప్రక్క వాక్యం సమకూర్చాలి
కావ్యం ప్రక్క కావ్యం గుదిగుచ్చాలి
ఉద్యమం తర్వాత ఉద్యమం ఉద్యమించాలి
అందరి రెక్కలమీద అందరూ
ఆకాశాన్ని అందని తీరాలకి అందుకుపోతే
సూచికాగ్రంమీద గోళం గింగురులు తిరుగుతుంది
నిశాంతం నిర్భ్రాంత పోతుంది
సమస్త లోకమూ ముక్కుమీద వేలువేసుకుంటుంది
పర్వత శిఖరంలా పడివున్న మంది
శిల్పాలు కింద చెక్కి ప్రాణం పొయ్యాలి
కండలకి చైతన్యం ప్రతీకరిస్తే
మంది అరుణగోళమై వికసిస్తుంది
మందికి సహజీవన నీతివాక్యం
కావ్యభూమిగా గుస్తరిస్తుంది.

విరియాల లక్ష్మీపతి
1943

సిద్ధార్థసదన్, 49-48-22, ఎన్.జి.వో.కాలనీ, విశాఖపట్నం-16.

[illegible]

[illegible]
[illegible]
[illegible]....
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]

*

[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]

*

[illegible]
[illegible]
[illegible]
[illegible]

పొయిట్రీ వర్క్‌షాప్

స్మృతి భారం



చీకటి వాకిట్లో ముదిసిన సంధ్య
ముడతలు పడిన శిధిల శిశిరం
ఆమె....
నడవలేదు, వినలేదు, చూడలేదు.
ప్రపంచం ఆమెలో పరావర్తనం కాదు
ఎప్పుడైనా లేచి కూర్చుంటే
కిటికీకే ఒక్కటే మిగిలిన కన్ను
పిల్లల ఆటలు, నవ్వుల మాటలు
అప్పుడప్పుడు కొట్లాటలు...
'ఏమిట్రా' అని ఆరా తీస్తుంది.
"నీకెందుకు" - అని విసుక్కుంటే కోపం.
మారు మాట్లాడకుండా
ముఖం తనలోకి తిప్పేసుకుంటుంది.

చల్లగా మెల్లగా
జ్ఞాపకాల చంద్రోదయమవుతుంది.
తనుకూర్చున్న పక్కమీద
చిన్నప్పటి రంగులభరిణల్నీ, పెట్టెల్నీ, తీసి-
కట్టిన గాజులు, వెలిసిన రుమాళ్లు,
ఖాళీ సెంటు సీసాలు, పూసలదండలు
రాసుకున్న పాటల పుస్తకాలు,
చూసుకుంటూ పాటలు మొదలు పెడుతుంది.
బాల్య యౌవనాల లోయల్లోకి
ప్రయాణం కడుతుంది.

పావడలూ, పట్టురవికెలూ
పెళ్ళిపందిళ్లూ, పూలదండలూ,
వెలుతురు సోకని గదుల

[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]

*

[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]

*

[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]

[illegible]

నియమబద్ధ రతి రహస్యాలూ,
కామ్పులూ, కాయపుండలూ
చావులూ, కొత్తకుండలూ,
పునరపి... పునరపి... ఇదేగా
ఆడ మనిషి జ్ఞాపకాల సారాంశం!
అవును- అంతే అయి వుండేది;
కానీ....
ఆమె ఆరుబయులు ఎరుగును
వెన్నెలా వేసవీ ఎరుగును
అప్పుడెప్పుడో అతను చెయ్యిఅందించి
ఉన్న ఊరు దాటించకపోతే
నిలవనీటి చెరువుతప్ప
నిర్ఝరీ వేగం తెలియకపోను.
ఒట్టిపుణ్యానికి ఒక దెబ్బవేస్తేయేం గాక,
ఓదార్పు గల కన్నీరుందని తెలిసింది.
పంజరంలో బంధిస్తే యేంగాక
సౌందర్య సమరం మాటున
సర్వ రహస్యాలు తెలిసాయి
గుండెలు చెదిరిపోతే యేంగాక,
గొంతులోకి కూనిరాగం వచ్చింది.

* * *

ఆమె అలా పాడుతూనే వుంటుంది
ఎక్కడో చీకటి పొంచి వుండే
వింటూనే వుంటుంది.
ఇంతలో ఎవరో వచ్చి దీపం వేస్తారు.
పక్కమీద వస్తువులు వదలి
జ్ఞాపకాల భారంతో ఆమె
నిద్ర పోతూ వుంటుంది.

ఇంద్రగంటి శ్రీకాంత శర్మ
1944

59 ఎ-6/1-11 లైన్ ఒకటి, విజయవాడ 520 008.

May 1986

[illegible]

Wednesday 7

[illegible]

Pbl. Udayam

[illegible]

Thursday 8

[illegible]

పొయిట్రీ వర్క్‌షాప్



నడుస్తోంది నిలకడగానడుస్తోంది

ఖంగారు ఒకటే ఖంగారు
అమ్మాయికి ఈడొచ్చేసిందని
ఖంగారు ఒకటే ఖంగారు
జాజిపువ్వల్లే వాసనేసేందుకు
అరటి చెట్టల్లే గెలవేసేందుకు
సిద్ధంగా ఉండాల్సిన పిల్ల
తన ఆడతనాన్నే
ఖాతరు చేయకుండా
చేతుల్నిండా పుస్తకాల్తో
బుర్రనిండా ఆలోచనల్తో
టకటకా నడుచుకుంటూ
వెళ్ళిపోతోందని
ఖంగారు ఒకటే ఖంగారు

ఇంట్లో పాచి వ్యాడవకుండా
అంట్లలాగే ఉన్నా
పెన్నూ జామెట్రీ బాక్సూ తీసుకొని
హడావుడిగా
హు! ఎంత పొగరో!
ఈ తిమ్మిరి దిగక పోదు
డాక్టరు కావాలనుకుంటుందేమో!
సైనేడు అందుబాటులోనే ఉంటుంది
ఇంజనీరు కావాలనుకుంటుందేమో!
కట్టే వంతెనల కింద పారే నదులున్నాయి!

Saturday

వకీలు కావాలనుకుంటుందేమో!
వత్తుగా చుట్టూ చట్టం అల్లుకునే వుంది!
మనిషిగా బతకాలనుకుంటుందేమో
ముళ్ళ కంచెల ముడి బిగిసే వుంది!

అయినా బెదరదేం?
వేసే అడుగుల్లో ఆ స్థిరత్వం ఎక్కడిది?

నిటారుగా ఉన్న ఆ ఆకారంలో
ఎక్కడా నాజూకుతనం లేదు
నిబ్బరం తప్ప
నలిగిపోవాలన్న కాంక్ష లేదు
ఒదిగి దాగాలన్న వాంఛ లేదు

నట్టనడి ఎండలో
నడిచిపోతున్న ఆ పిల్లకి
మంచి భవిష్యత్తు కనిపిస్తోంది
దేశపటం కనిపిస్తోంది
ఆడపిల్లనని మర్చిపోయింది
గుర్తు చెయ్యాలనుకున్న వాళ్ళకి
అందకుండా పోతోంది
నిలకడగా నడుస్తూ పోతోంది.

వాణి
1944

పండరీపురం, చిలకలూరిపేట, గుంటూరు జిల్లా.

6 జూలై 30-1990

[illegible]

నిజమే [illegible]

[illegible]

నిజమే [illegible]

[illegible] ([illegible]?)

[illegible]

నిజమే [illegible]

[illegible]

నిజమే [illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

నిజమే [illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]


[illegible]

[illegible]

[illegible]

[illegible]

పొయిట్రీ వర్క్‌షాప్



ఒళ్లి దుఖ్ఖం చుక్క

నిజమే చీకటిగానే వుంది
గడ్డ కట్టిన మృత రక్తంలా-
శాపజనిత మునలాల అరగని ములుకులు
మొలిచి పెరుగుతూనే వున్నాయి
కత్తుల కారడవుల్లో భ్రాతృ హననాలు -

శవాల కుప్పల మధ్య స్వాతంత్ర్యోద్యమ సంధ్య
కిరణాలు విచ్చుకోకముందే
ఉన్మాదంతో కూల్చుకున్న తండ్రి
స్మృతి విగ్రహాల నడుం విరిగేలా
వేస్తూనే వున్నాం బాంబుల దండలు
మనిషిలో మృగానికి
పదును పెడుతూనే వున్నాం కొమ్ములూ కోరలూ
నిజమే చీకటిగానే వుంది
గుండె రూపంలోని మన దేశందేహం నిండా
మండుతూనే వున్నాయి గుళ్ళపుళ్ళు

తెర చిత్రహింసల తన్మయులై
బొమ్మాయుధాల్తో నేరుస్తూనే వున్నారు మరి
మన పిల్లలు చావాటలు -
రేపటి హత్యల రిహార్సల్స్ -
నిజమే - చీకటిగానే వుంది

[illegible]

అయినా ఈనిశి నిరాశాకాశంలోనే
నాక్కనిపిస్తోందో మహావిద్యుల్లత
సూక్ష్మ బిందు విరాట్ స్వరూపం -

ఆ వేదన బడబాగ్నులు
ఆ వేశం జ్వాలాముఖులు
ఆక్రందన ఝంఝులు ఆర్తారవాల తుఫాను -
నివురు మగతల మానవతను

జాగరితం చేసి ప్రాణం పోసి
గాయబడ్డ గుండె గుండెకూ
వచ్చని ఆశను పంచగల శక్తి
అది
మౌనంగా మ్లానంగా
సామాన్య శ్రమజీవి చలించి
విడిచిన ఓ కన్నీటిచుక్క
నిరసన అణువిస్ఫోటన.

మల్లిక్
1945

31-వరాంకుశపురం వీధి, కొడంబాకం, మద్రాసు 600 024.

నల్ల జెండా

కొంతమంది ఖరీదైన నేతలు
ఏం మాట్లాడుతారు?


ఏ ముఖం పెట్టుకొని నవ్వుతారు!
~~[illegible]~~ ముఖాన్ని సినిమాల పత్రికలకు కదా
~~[illegible]~~ నాడు పత్రిక రంగుల కావ్యాలు
రంగుల ~~వెక్కిరింపులు~~ [శైలీకరించిన రూపాలుగా] విహరిస్తుంటాయి

కానీ
దుఃఖాన్ని మలిచిన [illegible] రంగు
ప్రపంచంలో ఉందా!

నల్ల జెండాల తప్పు
ఎగరేస్తున్న దానికేం జరిగింది?

యం.కె. సుగమ్ బాబు

పొయిట్రీ వర్క్‌షాప్



నల్లజెండా

కొండంత బరువు నెత్తిన
ఏం మాట్లాడతాడు
ఏ ముఖం పెట్టుకొని నవ్వుతాడు
ఉన్న ముఖాన్ని ఏనాడో చెక్కేశారు కదా...
ఈనాడు హోలీ పండుగ కావచ్చు
రంగులు కేరింతలు కొడుతూ విహరిస్తూ ఉండొచ్చు
కానీ
దుఃఖానికి మించిన గాఢమైన రంగు
ప్రపంచంలో ఉందా?
నల్లజెండాలు తప్ప
ఎగరెయ్యడానికేం మిగిలింది!

[illegible]
[illegible]

ఆంధ్రభూమి దినపత్రిక, 36, సరోజినీదేవి రోడ్,
సికింద్రాబాదు 500 003.

[illegible] I

[illegible] [illegible]

[illegible] ″ [illegible]

1. [illegible] [illegible]

[illegible] ″ ″

[illegible] ″ ″

[illegible] ″ ″ [illegible]

2. [illegible] [illegible] ″ [illegible]

[illegible] ″ ″

[illegible] ″ ″

[illegible] ″ ″ [illegible]

3. [illegible] [illegible] ″ [illegible]

[illegible] ″ ″

[illegible] ″ ″

[illegible] ″ ″

[illegible] ″ ″

[illegible] ″ ″ [illegible]

---

4. [illegible] [illegible] ″ [illegible]

[illegible] ″ ″

[illegible] ″ ″

[illegible] ″ ″


[illegible] ″ ″

[illegible] ″ ″ [illegible]

[illegible] [illegible] ″ [illegible]

[illegible] ″ ″

పొయిట్రీ వర్క్‌షాప్



బుగతోడు గూడుబండి

మైసూరెద్దులు బండిని బూసీ — బుగతోడు గూడుబండి
ఎద్దుల కొమ్ములు రంగులురాసీ — " ||మైసూ||

రంగులు రాసిన కొమ్ములు కేమో — బుగతోడు గూడుబండి
గజ్జలు గంటలు మువ్వలు గట్టీ — బుగతోడు గూడుబండి
పువ్వుల కొరడా సేతిని బట్టీ — బుగతోడు గూడుబండి
బక్కిపోతు నా గెక్కాడమ్మో! — " ||మైసూ||

సాకలరేవూ పాకలు దాటీ — బుగతోడు గూడుబండి
గెలుగలు గలుగెలు గెలుగెలుమంటూ — బుగతోడు గూడుబండి
ఘణఘణ ఘణ ఘణ మంటూ — బుగతోడు గూడుబండి
గాలి మేఘమై వత్తందదుగో — " ||మైసూ||

కోడిపెట్టలూ కూరతట్టలూ — బుగతోడు గూడుబండి
కుక్కి కుక్కి ఎక్కించడానికీ — బుగతోడు గూడుబండి
కొంకి నక్కలా కొండల కాసీ — బుగతోడు గూడుబండి
రంకె లేసుకో నొత్తందదుగో — " ||మైసూ||

కంది మూటలూ కంద దుంపలూ — బుగతోడు గూడుబండి
దండుకొనీ దోసెయ్య డానికీ — బుగతోడు గూడుబండి
దుమ్ముల గుండుల కొండల కాసీ — బుగతోడు గూడుబండి
దుమ్ము రేపుకో నొత్తందదుగో — " ||మైసూ||

ఎలంకాయలూ సెలంకాయలూ — బుగతోడు గూడుబండి
ఏరుకు వూరికె ఎల్లడానికీ — బుగతోడు గూడుబండి
ఎర్రజిందవల ఏటి దెబ్బలూ — బుగతోడు గూడుబండి
ఎక్కుడు ఎక్కి వత్తందదుగో — " ||మైసూ||

[illegible] " "
[illegible] " "
[illegible] " "
[illegible]
[illegible] " "
[illegible] " "
[illegible] " "
[illegible]
[illegible]
[illegible]
[illegible] " "
[illegible] " "
[illegible] " "
[illegible] " "
[illegible]
[illegible]
[illegible] " "
[illegible] " "
[illegible] " "
[illegible] " "
[illegible]
[illegible]
[illegible] " "
[illegible] " "
[illegible] " "
[illegible] " "
[illegible] " "
[illegible]

వంగపండి

ఆనబకాయలు అల్లంకొమ్ములు బుగతోడు గూడుబండి
అల్లుడింటికే వంపడానికే బుగతోడు గూడుబండి
కొండ సెలకలా వండల కాసీ బుగతోడు గూడుబండి
ఒంకరు తిరిగీ వత్తందదుగో " ||మైనూ ||

తట్టులతోనీ సింతపండురా బుగతోడు గూడుబండి
మట్టి మట్టీ ఎక్కించడానికే బుగతోడు గూడుబండి
తాటి సెట్టులా తంపర దాటీ బుగతోడు గూడుబండి
తావర సెరవ్వూ గట్టెక్కిందీ " ||మైనూ ||

రాతిరిదాకా రైతుల సేతా బుగతోడు గూడుబండి
పని సేయించీ సంపడానికే బుగతోడు గూడుబండి
రాంపోతులా రాతులుదాటీ బుగతోడు గూడుబండి
రత్తం మట్టీ వత్తందదుగో " ||మైనూ ||

కూలి లేదనీ సెప్పడానికే బుగతోడు గూడుబండి
వడ్డీ డబ్బులు అడగడానికే బుగతోడు గూడుబండి
గెడ్డతోవలో అడ్డగ తిరిగీ బుగతోడు గూడుబండి
గెంతులేసుకో నొత్తందదుగో " ||మైనూ ||

గేదలు మేసిన వూదల మడిలో బుగతోడు గూడుబండి
ఊబిలో దూరీ వుండలు రాక బుగతోడు గూడుబండి
గిడగిడ గింజుకు తన్నుకున్నదీ బుగతోడు గూడుబండి
ఎనక్కి ఎద్దులు నక్కుతున్నదీ " ||మైనూ ||
బుగతోడి గూడుబండి

వంగపండు
1946

వీరభద్రాపురం, బందలుప్పీ, విజయనగరం జిల్లా.

~~కొత్త పుస్తకం మావంటిది~~

12.8.1984
8.30AM

రోజులూ వెంట క్షణాలు నీవు కాని సమయాల్లోను
లోపల దాగిన కవిత్వం మంచుపైనా
పిచ్చికల/రంగుల వర్ణాలైనా
పసిపాప నవ్వులూ కాని ఉక్కపిట్టలైనా
కాదనగలవా అని -

పక్షి దారాలు దాటికి నావాల
తల్లి పల్లె నోగలను
నాటికి రంగురంగుల పక్షులు కోయగలను
పూవాల సుగంధాన్ని కవితలా వెదజల్ల గలను
అరుణ సౌందర్యాన్ని నా బొమ్మలకి పూయగలను
పసిపాప ఉద్దాల్లో ప్రకృతి నియంత్రణ్ని
ప్రదర్శించగలను
ఉక్కపిట్టల్లో ఆకాశాన్ని చూపగలను
నీ రెండు/ప్రాణి మాటల దారికి నావాల
లోపలే వెంటా తెరుచుకున్న
రెండు మెరుపుల దారికి నావాల
లోపల పక్షి వేసింది
నీ మోసపు గీతాల విప్లవం నావాల

పొయిట్రీ వర్క్‌షాప్



గీతం పునీత మౌతుంది

జేబులో రెండే రెండక్షరాలు వేసుకొని బయల్దేరాను
రోడ్డుమీద ఏ గీతం తుంపులైనా
ఏ పగిలిన రంగురంగుల అద్దాలైనా
కనీసం పిల్లలాడుకునే అగ్గిపెట్టె లైనా
దొరుకుతాయని –

సన్నని దారాలు దొరికినా చాలు
వస్త్రాలల్లుకో గలను
రంగురంగుల పువ్వుల డిజైన్లద్ద గలను
భావాల సువాసనల్ని నల్దిశలా వెదజల్ల గలను
ఆకుల సౌందర్యాల్ని నా బొమ్మలకి పూయ గలను
పగిలిన అద్దాల్లో ప్రకృతి నియంతృత్వాన్ని
ప్రదర్శించ గలను –

అగ్గిపెట్టెల్లో ఆకాశాల్ని చూప గలను
ఓ రెండు పొడిపొడి మాటలు దొరికినా చాలు
రోడ్డుపై ఎండలో వేగుతున్న
రెండు బటానీలు దొరికినా చాలు
రోడ్డు పక్క మీంచి
ఏ చీకటి గీతాలు విన్పించినా చాలు

నా పుంటిని మట్టిన
నరాల్లో మీటుతోగాలను
నీమా సంగీతాల్లాల వింటగలను
సముద్రతీరాల్లో పొంకి ఇసకను
నా రక్తంతో తడిపి
ఇళ్లా గోడాల్ని సాధించగలను
పిల్లల కోసం
నాళ్ళ నడు కాల్లో పుట్టింది
(ప్ర)శాంత ఉదయాల్ని దర్శించగలను
కళ్ళతో [illegible] సాయంత్రాల్ని ఎదిరించగలను
నక్షత్రాల్ని మాసాన్ని
నవ యవ్వనుక్కి రాగలను
సెలయేటి తెరకెత్తరాట
లేపుకుని ఎయమ్లాను
తెంపు మిసుమకి రాత్రి నాంది కొరమాట
[illegible]
పులొమ్మిటి మెల నాటు కోగలను
సంద్ర/లోలోంట దిక్కు [illegible]
[illegible] మాల ప దిక్కు [illegible]
ఉపిరి పీల్చుస్తే [illegible] పి కట్ట గలను *
దిక్కులాల్లో నాగీతం పుటితమా మంటు
సమతా

నా గుండెని చుట్టిన నరాల్ని మీటుకో గలను
నేనూ సంగీతాన్నాలపించ గలను
సముద్రతీరాల్లో పొడి ఇసుకను
నా రక్తంతో తడిపి
పిల్లలకోసం ఆశా సౌధాల్ని నిర్మించ గలను
వాళ్ళ ముఖాల్లో పుష్పించే
ప్రశాంత ఉదయాల్ని దర్శించ గలను
నక్షత్రాల్ని చూస్తూ నవయవ్వనుణ్ణే కాగలను
జేబులో రెండే రెండక్షరాలు వేసుకొని బయల్దేరాను
రెండు చెకుముకి రాళ్ళు దొరికినా చాలు

నిప్పు రాజేసి చలి కాచుకో గలను
గుండెలోతుల్లోంచి అగ్ని సరసుల్ని తోడిపోయ గలను
అగ్నిశిఖల్లో నా గీతం పునీతమౌతూంటే
నాగీతం కాంతిలో ఎక్కడ ఏ మూల
ఏ జీవం ఊపిరి పీలుస్తున్నా
ఇట్టే పసికట్టగలను.

సుమనశ్రీ
1947

ప్లాట్ నెం **121/3**, కల్యాణనగర్,

సంజీవరెడ్డి నగర్, హైదరాబాదు **500 038.**

వందనాలు వందనాలమ్మో మా బిడ్డలు


వందనాలు వందనాలమ్మో మా బిడ్డలు
వందనాలు వందనాలమ్మో మా కూనలు

వీరులార వీరులార - రాజీకిల్ల ఊరులార
రాజీకల్ల ఊరులార - తెలంగాణ బిడ్డలార
బక్కి రొమ్ముల బంగిపోలు - సుక్కలల్లో కల్సినార్
ఏ దిక్కు తొనాల్లరా - మా బిడ్డలు
మరుది కుల్ల చూపే చెకలయ్యిందిరో మా బిడ్డల

కావు కావున కాకులరిస్తే
లేబప్ప దెబ్బ పటారిస్తరం
ఎవ్వరొస్తరని చెప్పు మాని
ఎదిరి చూస్త బొర్పులంటిం
వీరు కాకమ్మలయ్యి వస్తరా - మా బిడ్డలు
మాకేస్తు తోసి తొర్లిపోయిరా

ఇంటి ముంగటి పెరు మొలిసి
మక్కపెత్తె మేము పుక్కరం -
కొంటె కాలు మదనిడిపి
గొంతు గుమ్మిన్ని నెలసం బక్కరం -

పొయిట్రీ వర్క్‌షాప్



వందనాలు వందనాలమ్మో మా బిడ్డెలు

వందనాలు వందనాలమ్మో మా బిడ్డెలు
వందనాలు వందనాలమ్మో మాకూనలు

వీరులార వీరులార - రాడికల్ల శూరులార
రాడికల్ల శూరులార - రైతుకూలి బిడ్డెలార
ఒక్కొరొకరు ఒరిగిపోయి - సుక్కలల్లో కల్సినార
ఏ దిక్కులేనోల్లకూ - మా బిడ్డెలు
మీరుదిక్కు చూపే చెక్కలయ్యిండ్రా మా బిడ్డెలు -

కావు కావున కాకు లర్సితే
తలుపు దెర్సి పలుకరిస్తం
ఎవ్వరొస్తరో చెప్ప మాని
ఎదిరి చూస్తు కూర్చుంటం
మీరు కాకమ్మలయ్యివస్తరా - మా బిడ్డెలు
మాకడ్పుతీపి తీర్సిపోతరా - మా బిడ్డెలు ||వం ||

ఇంటి ముంగటి పెరుడులోన
మక్క సేలై మేముపుడ్తం
వొంటి కాలు మీద నిల్సి
కొడుకు నిమ్మని తపం బడ్తం -
మా డొక్కల్లో దాసుకొంటాము - మా బిడ్డెలు
తల్లి మమత తీర్చుకుంటాము - మా బిడ్డెలు ||వం ||

మా దిక్కు లేక మా పుస్తకాలేలుపాము . నా బిడ్డలు.
చేల్లో మనకి ఉర్చలేక దొర్లాలు ॥ । మా॥

దసరా పండగ దగ్గరుంది
దర్జీ వాళ్ళు కుట్టే గాని
చెమ్మచెక్క పాటలుదెస్తం
నేను కైరుత కొత్త సంచి
ఏడాదంతా బుక్కుపుస్తకం
అలాగే అన్నం తినాలంటే
తెల్ల పాలెండి ఉండే మిక్కి -
తెచ్చి కొట్టి ఉడికి పెట్టి నాలుగు
మన పంటలకి ఉన్నాయి వాళ్ళరా - నా బిడ్డల.
మన బెంగ తీర్చేవాళ్ళెవరా

ఎప్పుడు దెబ్బలు తిన్న గొప్ప
అమ్మ అని పిల్చినట్టే
మీ అమ్మ అన్నిటికి ఎదురుచూస్తుంది
మీ నాయన అన్నం పెట్టిన
బిడ్డ దూరం దగ్గ రాని
గాలి జేసిం చెప్పుతే
మీరు పిల్ల అడిగే తెమ్మనస్తరా - నా బిడ్డలు.
నాకిల్లు ఏలా లేక పోయెరా

దసర పండుగ దెగ్గరుంది
దర్జివాల్లు కుట్టరావి
తమ్ముకనికి ప్యాంటు దెస్తం
నీకు షెర్టు దెస్తమంటె
ఏదివొద్దని జిద్దుచేస్తిరొ
అలిగి అన్నం దినకపోతిరి
తెల్ల ప్యాంట్ ఎర్ర షెర్టు
తెచ్చి కుట్టిపెట్టినాము
మీరు పాలపిట్టై చూసిపోతరా - మా బిడ్డెలు
మీరు జెంబి ఆకై కల్సిపోతరా - మా బిడ్డెలు ||వం ||

ఎవ్వరో పొయ్యింట్లకొచ్చి
అమ్మ అని పిల్సినట్లై
మీ అయ్య అన్నకు తెలియకుండ
మీ వంతు అన్నం దాపెట్టిన
దిడ్డి దర్వాజ దెగ్గరేసి
గొల్లెము బేడం వెయ్యలె
మీరు పిల్లి అడుగు లైవొస్తరా - మా బిడ్డెలు
దాగుల్ల మూతలాడిపోతరా - మా బిడ్డెలు ||వం ||

వొద్దురా వొద్దుర కొడుక
దొరల తోని యుద్ధ మొద్దని
నెత్తినోరు గుద్దుకున్న
ఎంత సెప్పిన వినకపోతివి
ఆ మక్కజొన్న కంకులౌతారా - మా బిడ్డెలు
మా సంకలల్లో బిడ్డెలౌతారా - మా బిడ్డెలు ||వం ||

చెప్పి దా నాగుల క కొడుక
తొలి బోసి వేంచి పెంచ్చి
సెయ్య నారు గున్నగె సుగ్గి
ఎంద సెప్పిన మరకగాలలా
ఆ మక్కజొన్న కంకులతోటలారా. మాయాలైలు
మా సంకల్లో బిడ్డలతోటలారా — " " రావు

కప్పిన ఆ తెల్ల బట్టను
కంటిపాపల చూసుకొంటాం.
పచ్చ గడ్డి పెంచి పెట్టి
పాలకుమారి పెంచుకుంటాం
ప్రతి నాములు దాచుకొస్తే -
కాన్పు చేసి కాపాడుతాం -
~~[illegible]~~.
లేత లాగిన నాటి మొలకే
లేత్త క్రేముల సుగ్గుపొత్తై.
మా ప్రతి నాపులయ్యి నోస్తారా — మాయాలైలు.
మీరు మళ్లీ జన్మమై మాకెలుకటలారా

లేత్త తోనె కుసురు మానను
పెంచి పోచి పెద్ద చేస్తాం -
మీ వాలు బొమ్మ గా మారు వేసి
నాటి వేసియు దాచికెక్కం -
ఆ సుర్ర నేల పేలుతోటలారా — మాయాలైలు
మా పై జోక నాంటుగాపోలిరా "

కట్టేన ఆ తెల్ల ఆవును
కంటి పాపల చూసుకొంటం
పచ్చగడ్డి పిండి బెట్టే
ప్రాణమోలె పెంచుకొంటం
పురిటి నొప్పులు దానికొస్తే -
కాన్పు చేసి కావలుంటం -
తల్లి త్యాగను నాకుతుంటే
తల్లి ప్రేమలు గుర్తుకొచ్చె
మా పురిటి నొప్పులయ్యి వొస్తరా - మా బిడ్డెలు
మీరు మల్లి జన్మె మాకె బుడతరా - మా బిడ్డెలు ||వం ||

తల్లిలేని కుక్క కూనను
పెంచి పాది పెద్ద చేస్తం
మీ వొంతు బుక్క మరువ కుండ
దాని వొంతు దాని కెడ్తం -
ఆకుక్క పిల్ల సేతు లొత్తారా - మా బిడ్డెలు
మాకు షేక్‌హోండు ఇచ్చిపోతరా - మా బిడ్డెలు ||వం ||

జోడు కోడి పుంజులాకు
తోడుకోడి పెట్ట దెస్తం
తొల్సూరు గుడ్డు బెడితే
మీ పేరు మీద పొదుగేస్తం
గుడ్డు తొల్సుకుని పుట్టేన
కోడిపిల్లకు నీళ్ళు బెడ్తం
గద్ద డేగలు తన్న వొస్తే -
తల్లికోడై కావలుంటం

[illegible]

ఉండి వాదన్న మొండివాదన్న -
సెగలు తాకిన గుండె వాదన్న.
ఎత్తైన ఆ పర్వతాంచును
[illegible]
[illegible]
[illegible] ॥

విప్లవాభివందనాలతో

[illegible]

దండి వాడవు మొండి వాడవు
సెమలు నిండిన గుండె వాడవు
ఎత్తిన ఆ ఎర్ర జెండను
పాణముండగ విడవ నన్నవ్
మీ నెత్తురూ జెండిచ్చిపోతరా - మా బిడ్డెలు
మేము ఎత్తుకుంటె ముర్సిపోతరా - మా బిడ్డెలు.


గద్దర్
1948

జననాట్యమండలి, వెంకటాపురం, సికింద్రాబాదు.

[illegible]

[illegible]

పొయిట్రీ వర్క్‌షాప్



వాళ్ళు వలస పోతున్నారు

నెత్తుట్లో పదునుదేరిన నెలవంక
పాతబస్తీలో ఎర్రవెన్నెల కాస్తుండగా
రథచక్రాలు రేపిన దుమారం
కళ్ళల్లో అసురసంధ్యల్ని రగిలించగా
తగలబడుతున్న ఇళ్ళను చివరిసారి చూసుకోకుండానే
ఆత్మీయుల శవాలను స్మృతుల స్మశానంలో పూడ్చేసుకుని
దేవుణ్ణి శపిస్తూ అనుక్షణం విలపిస్తూ
వాళ్ళు వంతెన దాటి వలస పోతున్నారు

అనుమానం నీడగా అవిశ్వాసం ఊపిరిగా
కన్నీటితెరల మసక కమ్మినప్పుడు
కత్తులు చేసిన గాయాలు కళ్ళే దారి చూపగా
చార్మినార్ నీడలో సేదదేరకుండానే
మూసీ కెరటాలతో ముచ్చటించకుండానే
వాళ్ళు వంతెన దాటి వలసపోతున్నారు

హఠాత్తుగా శత్రుదేశంలో మేల్కొన్నవాళ్ళు
అర్ధరాత్రి యుద్ధభూమిలో పరిగెత్తిన వాళ్ళు
చదరంగంలో పావులైన వాళ్ళు
బాధలైన వాళ్ళు, గాథలైన వాళ్ళు
వంతెన దాటి వలస పోతున్నారు.

అమ్మంగి వేణుగోపాల్
1948

19, గౌతమీపురి కాలనీ, డాన్‌బాస్కో స్కూలు దగ్గర,
ఎర్రగడ్డ, హైదరాబాదు *500 018*.

[illegible]

పొయిట్రీ వర్క్‌షాప్

అవిశ్వాసానికి గుడ్‌బై



సుదూరపు
ఓ ఆశావహ మేఘ గర్జనకి
భూమిపొరల్లో దాగిన ఫోనెక్స్ పక్షి విత్తనం
ప్రాణం పోసుకొంటోంది
నిర్జీవ సదృశదేహపు
రక్తసిక్త గాయాల్లో రక్తకణాల కదలిక

కాలిన చితిలోంచి
బూడిదై ఎగిరే రేణువులోంచి
ఎగిసిదూకి మీ ముందు ప్రత్యక్షమవుతున్నా
ఈ యుగానికి ప్రతిపదార్థ రచన చేయడానికి!

నా నుదుటి మీద కాంతిని వాలమని ఆజ్ఞాపిస్తున్నాను
కాంతికిరణాలు నుదుటి స్వేద బిందువుల్లో
తమ చెక్కిళ్ళు చూసుకుంటాయి
ఆ చెక్కిళ్ళ మీద మహాగాయం మాన్పడానికి
చరిత్ర అంగవైకల్యం పోగొట్టడానికి నా విశ్వాసాన్ని
మలామా చేస్తున్నాను –
నాకెందుకో మానవ చరిత్ర మీదా
ఓటమిలా కనిపించే గెలుపు మీదా
అపారమైన విశ్వాసం

[illegible] [illegible] చేసి నాకు ~~[illegible]~~ [illegible] [illegible]

[illegible] [illegible] [illegible] [illegible]

అక్షరాల్ని ~~[illegible]~~ పిల్లపిల్లల్ని వెంటేసుకు నేను బయల్దేరాను

[illegible] [illegible] [illegible] మొగ్గల్లాంటి [illegible]

[illegible] మాత్రం [illegible] [illegible]

నాకు [illegible] ఆకాశం

[illegible] [illegible] [illegible]

యంత్రం ~~[illegible]~~ [illegible] [illegible]

అక్షరాల్ని [illegible]

[illegible] [illegible] [illegible] [illegible]

[illegible] [illegible] [illegible] నా [illegible]

[illegible] [illegible] [illegible]

మైళ్ళు విస్తరించే మర్రి ప్రాణం
పక్షి రెట్టలో ఎండినబీజంలో దాక్కుంటుంది
విశ్వాసాన్ని నూరుపాళ్ళు వ్యక్తం చేయనివ్వండి
ఉప్పొంగే ప్రళయ నది
పర్వతాగ్రం కొసన బిందురూపంలో జారుతుంది

భీకర జలచరాల శిథిల చరిత్రకన్నా
వానపాములోని సజీవశక్తి మిన్న

నేలని సారవంతం చేసే దాని కర్తవ్యం మహోన్నతం!
విశ్వాసాన్ని ప్రతిచరణంలో పల్లవిలా పాడనివ్వండి
అక్షరాల్ని పిల్లపులుల్లా వెంటేసుకుని బయల్దేరాను

వర్షానికి ప్రాణులు తడిసి ముద్దవుతాయి
బీజాలు మాత్రం మొలకెత్తుతాయి రేపటి
ఆకాశాన్ని ముద్దాడేందుకు

నాకు బీజాలమీదే విశ్వాసం
మరల రాలినా ఫరవాలేదు
యంత్రం సజీవమైతే చాలు
— అక్షరాల్ని బిగించుకోగలను

అక్షరమంటే శబ్దం
ఈ శబ్దసంకేతాలు నిఘంటువుల్లో దొరకవు
అరణ్యంలో తీతువు నా దూరదర్శిని!

విశ్వాసాన్ని విల్లులా ధరించినవాడికి
ప్రతి అణువు శబరిమాత
విశ్వాసం లేకుంటే
ట్రిగ్గర్ మీద వేల్లో రక్తం ప్రసరించదు
ఆయుధం నేలపాలవుతుంది
పత్రికల్లో ఫొటోగా మారుతుంది

[illegible] ఒళ్ళులా [illegible]
పెను అలలు [illegible]
ఆకాశం [illegible]
[illegible] పై [illegible] రక్తం కదులును
[illegible]
[illegible]
[illegible]
[illegible]

ఇంతకాలం
అజ్ఞానంలో బతికిన [illegible]
అవిజ్ఞానంతో [illegible]
కలాన్ని [illegible] చేసి
దేహం [illegible] [illegible] !

[illegible] (signature)

విశ్వాసం లేకుంటే
అమ్మ గర్భాన్నే ద్వేషిస్తాం
ఇంతకాలం
అవిశ్వాసంతో బతికిన బతుక్కి అర్విదా

అవిశ్వాసంతో సదా జీవించేకన్నా
కలాన్ని వానపాముని చేసాక
దేహం ముక్కలు ముక్కలుగా తెగినా ఫరవాలేదు!

జయధీర్ తిరుమలరావు
1950

సూర్యనగర్, చిక్కడపల్లి, హైదరాబాదు 500 020.

ఓర్పు

మధురమైన
మాతృత్వంలోని మాధుర్యం కోసం
బాధల నవమాసాల బాధలను భరిస్తున్న
కన్నతల్లి ఓర్పును
అభినందిస్తాను!

ఒక క్షణం మెరుపు మెట్ల గాంభీర్య వెలుగు కోసం
ముక్కలుగా చీలుస్త గాని చీలుతున్న
మేఘమాల మేఘాల ఓర్పును
అభినందిస్తాను!

మొహం మీద ఉమ్మితే
సహించి తుడుచుకోవడం
మనిషి మహాత్ముల లక్షణం కాదు.
ఒక చెంప మీద కొడితే
రెండవ చెంప చూపించడం నచ్చదు
నిన్ను అసహ్యించుకుంటాను!

తారల దారి పడే నీడ
[illegible]
మనిషిలోని లోపాన్ని ఓర్పు [illegible]
అసమర్థులకే [illegible]!

— [illegible]

హైకవిత్రి వర్క్‌షాప్



ఓర్పు

ఒక్క క్షణం మెరుపుకోసం
ముక్కలుగా చీలుతున్న
మేఘమాల ఓర్పును
అభినందిస్తాను!

మధురమైన మాతృత్వం కోసం
బాధల మాసాలను భరిస్తున్న
కన్నతల్లి ఓర్పును
అభినందిస్తాను!

తరాల దోపిడీ మీద
తిరుగుబాటు చెయ్యని
మనిషి ఓర్పును మాత్రం
అసహ్యించుకుంటాను!

అదృష్టదీపక్
1950

రత్నంపేట, రామచంద్రపురం, తూర్పుగోదావరి జిల్లా *533 255.*

20-9-89
ఆంధ్రజ్యోతి ఆఫీసు

<u>బ్రిడ్జి</u>

ఇది బతుక్కీ చావుకీ మధ్య వంతెన!
[illegible] ట్రాఫిక్కు [illegible]
[illegible]
స్కూలు పిల్లల ఉరుకుల పరుగుల పాదాల కింద
తల్లిదండ్రుల కన్నీళ్ళ కంకరతో వేసిన రోడ్డు
పాలకెళ్ళిన పిల్ల ఇంకా రాలేదు
గుండెల్లో బ్రిడ్జి పడగొడుతుంది.
చెప్పకుండా సైకిల్ తీసికెళ్ళిన పిల్లవాడు
కన్నీళ్ళ వెలిసిన [illegible]
[illegible]
[illegible]
[illegible]

పొయిట్రీ వర్క్‌షాప్



బ్రిడ్జి

ఇది బతుక్కీ చావుకీ మధ్య వంతెన!
అలవి మాలిన ట్రాఫిక్‌ను మింగి
మెలికలు తిరిగే కొండచిలువ
స్కూలు పిల్లల బుజ్జి బుజ్జి పాదాల కింద
తల్లిదండ్రుల కళ్లు కంకరై తేలిన రోడ్డు.
పాలకెళ్లిన పిల్ల ఇంకా రాలేదు
గుండెల్లో బ్రిడ్జీ పరుగెడుతుంది.
చెప్పకుండా సైకిల్ తీసికెళ్లిన పిల్లవాడు
కన్నీళ్లు వెలిసిన దిగ్భ్రమాకాశంలో ఉదయిస్తాడు.
ఫెళ్లుమని తాకే పెట్రోలు దెబ్బ
మృత్యువాసన కొడుతుంది.
బ్రిడ్జీ కల్లోకొస్తే
రాత్రంతా లోయలోకి కూలుతున్న శబ్దాలు
బ్రిడ్జీ కింద
మున్సిపాలిటీల అరాజకీయ దుర్గంధాలు ప్రవహిస్తాయి.
బ్రిడ్జీని వెడల్పు చేయడానికి
పార్టీలు పోటీపడతాయి.
పార్టీల మధ్య బ్రిడ్జీ మరీ ఇరుకై
జీవిత గమనమె జామ్ అవుతుంది.

[illegible]

బ్రిడ్జీ మీద శంఖుస్థాపనల ఫలకాలు
కొట్టుకుపోయే శవాలకు సాక్ష్యం పలకవు.
కాలువ పొడవునా
గుడిసెల్లోని హాహాకారాలు
ప్రసార సాధనాల హోరులో వినపడవు.
అధికార్ల కార్లు బ్రిడ్జీని తప్పించుకోవడానికి
అల్లిబిల్లిగా తిరుగుతూ
ఇరుకు సందుల్లోంచి బయటపడతాయి.
నిజానికి దీన్ని డైనమేట్లతో కూల్చాలి

నిజానికి దీన్ని స్వార్థాల గుండెల్లో పేల్చాలి.
కాని, రేపు దీని మించే పొలవ్యూను రావాలి
అప్పటిదాకా
దీన్ని మునివేళ్ళ మీద మోయకతప్పదు.

యన్. గోపి
1950

ప్లాట్ *12; 13-120/*A, శ్రీనివాసపురం,
రామంతపూర్, హైదరాబాదు *13.*

మాతృత్వం వరమో శాపమో

స్వర్గమో నరకమో తేల్చి చెప్పమంటే

కత్తి అంచు మీద నుంచి సుతారంగా

గాయపడకుండా నడవడమే కదా

నన్ను నేనే ముక్కలు చేసుకుంటూ మొలుస్తున్న

చేతనాచేతన సందిగ్ధ మానసావరణాలూ

ఒకో ఒక నిర్ద్వంద్వ నిర్దిష్ట ప్రకటన ఎలా చెయ్యను

ఒకే ఒక స్పష్టమైన స్వచ్ఛమైన ఇష్టమైన ఎన్నిక

ఈ రెండువేల రెప్పపాటు కలల ప్రపంచంలో
[illegible] ఆకాశంలా [illegible] సాధ్యమేనా
కాపర్ టీలలాగా బిళ్ళలు పడిపోతున్నా

గర్భసంచులు
నిరంతరం మాయ పొరలను పెంచి కుంగి

శరీరాలు
శరీరాల్లో దాగి కనిపించని కాటువేసి పసిరిక

రహస్యంగా
నిశ్శబ్దంగా రోదిస్తూ పతనమయ్యే పిండాలు

ఫలదీకరణ ప్రయోగాలు యజ్ఞాలు బలులు

గాయాలనే విందులుగా మానసిక హింసే [illegible]

దారిన పడ్డ [illegible] చరుసర్పాలా
అంగాంగాన పాపం చేయబడిన [illegible]
రక్తంలో నిక్షిప్తమైన
మాతృత్వాకాంక్షలు [illegible]

పొయిట్రీ వర్క్‌షాప్



మాతృత్వం

మాతృత్వం వరమో శాపమో
స్వర్గమో నరకమో తేల్చిచెప్పటమంటే
కత్తి అంచుమీద నుంచి సుతారంగా
గాయపడకుండా నడవటమే కదూ -
నన్ను నేనే ముక్కలు చేసుకుంటూ మూలుగుతున్న
చేతనా చేతన సందిగ్ధ మానసావరణంలో
ఒకే ఒక నిర్ద్వంద్వ నిర్దిష్ట ప్రకటన
ఒకే ఒక స్పష్టమైన స్వచ్ఛమైన అచ్చమైన ఎన్నిక
అమావాస్య లేని ఆకాశంలా అసాధ్యం కదూ
కాపర్ టీలతో చిల్లులు పడిపోయిన గర్భసంచుల నడుమ
మాయ పొరలను మోసి మోసి కుంగే శరీరాల మధ్యలోంచి
జలపుష్పాల్లా దోగాడే పాపలు చేయెత్తి పిల్చినపుడు
శరీరాల్లో దాగి కనిపించని కాటువేసే పసిరిక పాములు
నిశ్శబ్దంగా రహస్యంగా రోదిస్తూ పతనమయ్యే ఫీటస్‌లు
తరతరాలుగా నా రక్తంలో నిక్షిప్తమైన
మాతృత్వ కాంక్షల్ని రెచ్చగొట్టి వొదిలినప్పుడు

ఉప్పెనలై ఉప్పొంగి పొంగే ఉద్యమాన ప్రజాస్వామిక (ప్రగతిశీల ప్ర...)

ఆడపిల్ల పుట్టితే మొగ్గుతున్న తెలివిలేని భారతీయ
సమాజానికి ఆడపిల్లనే ఇవ్వరాదనే ప్రతీకార భావం జ్వలిస్తున్నప్పుడు
ప్రభుత్వ కుటుంబ సంక్షేమ పథకాల మారణహోమ

అన్ని పరిపాలన ~~[illegible]~~ ఆధారంగా సాగుతుంటే

~~[illegible]~~ తల్లి తాపత్రయ చెల్లాచెదురవ్వే మానవాళి (సంగతి)

ఈ సాంఘిక ఆర్థిక రాజకీయ రాక్షసీయ

మానవాతీత దుర్మార్గాల కాలుష్యాంధకారంలో

చెల్లెలా చెలియా —

ఒకే క్షణాలు నా ఉద్యమతనం
నా కల స్వర్గం నరకం
ప్రేమలోకం మారణహోమం
బ్రహ్మానంద క్షణం బాధాతప్త హృదయం

ఆడపిల్ల పుట్టినందుకు కాదు బాధ ఆడపిల్లను ఎదగనీయని మనుషులు చూస్తున్నప్పుడు

— ఓల్గా

ఫలదీకరణ ప్రయోగ యజ్ఞాల్లో నిత్యబలులై
గౌడ్రాలనే నిందలతో మానసిక హింసా నైవేద్యాలారగించి
అమ్మాయో అబ్బాయో ముందే తెల్సుకునే వైజ్ఞానిక ప్రగతికే
ఆడపిల్ల పుడితే మోయాల్సిన అవమాన భారానికే
ఆడపిల్లనే కనితీరాలనే ప్రతీకారభావం సమాధానమవుతుంటే
ప్రభుత్వ కుటుంబ సంక్షేమ పథకాల హోరుతో
తూట్లు పడిపోయిన శరీర శకలాలతో
తమ తాపాన్ని చల్లార్చుకునే మగవాళ్ళుముండే
ఆత్మీయతకోసం ఆప్యాయాలింగనం కోసం
బీడైన దేహపు నెర్రెలు విచ్చుకుంటున్నప్పుడు
ఈ సాంఘికాసాంఘిక, రాజకీయారాజకీయ
మానుషామానుష దుర్భేద్య కాలుష్యాంధకారంలో
అమ్మలారా! అయ్యలారా!

ఒకే క్షణంలో నా అమ్మతనం
నాకు స్వర్గం నరకం
ఆనందం విషాదం
అమృతం హాలాహలం
బ్రహ్మానంద భరితం బాధా తప్తభాండం.

'ఓలా'
1950

ఉషాకిరణ్ మూవీస్, బేగంపేట బ్రిడ్జి దగ్గర, హైదరాబాదు 16.

~~దృశ్యాలెన్నున్నా! కేవలం దృశ్యం~~

~~అదృశ్య దృశ్యం~~ -

దృశ్యం మారిపోవాలని

ఆ పుణ్యక్షేత్రానికి నేను చాలా సార్లు వెళ్ళాను

